



# శ్రేష్ఠతా సోపానపథం




ఆంగ్ల మూలం:
నారాయణ

అనువాదం:
శ్యామసుందర్

# శ్రేష్ఠతాసోపానపథం

ఆంగ్లమూలం:

**నారాయణ**

అనువాదం:

**శ్యామసుందర్**

ప్రచురణ:

**శ్రీ సీతారామ సేవాసదన్**

మంథని-505 184

జి॥ కరీంనగర్. ఆ.ప్ర.

*గ్రంథకర్త ఇతర రచనలు:*

**నవ సహస్రాబ్దిలో నేతలకు స్వతంత్రాభిప్రయాలు** (ఆంగ్లం)

**బాధ్యతాయుత నేత** (ఆంగ్లం)

**బాధ్యతాయుత నేత** (గుజరాతి)

**ఉదాత్తనేత** (ఆంగ్లం)

**ఉచితమైన సమగ్రమైన యాజమాన్యం** (ఆంగ్లం)

**శృతి - అపశృతి** (ఆంగ్లం)

**సనాతన హైందవ ధర్మం పైన ఇతర గ్రంధాలు**


*ప్రథమ ముద్రణ:*


# శ్రేష్ఠతాసోపానపథం


**నారాయణ** (EMail: narayana@exelind.com)



*ప్రకాశకులు:*

**శ్రీ సీతారామ సేవాసదన్**

తమ్మిచెరువుకట్ట, మంథని-505 184.

*ముద్రణ:*

**సత్యనారాయణ ఆఫ్‌సెట్ ప్రింటర్స్**

తిలక్‌రోడ్, కరీంనగర్.

ఫోన్: 0878-2243026

**యస్మాత్ క్షరమతీతోహ మక్షరాదపి చోత్తమః**
**అతోస్మి లోకోవేదేచ ప్రథితః పురుషోత్తమః**


భ.గీ. అ15–శ్లో18.

నేను క్షయమునకును అక్షయమునకునూ అతీతుడనైన ఉత్తముడను. లోకములను వేదము లందునూ ప్రసిద్ధుడనైన పురుషోత్తముడను.

**ఎక్సెల్** (క్రి) = శ్రేష్ఠమైయుండు

**ఎక్సెలెన్స్** (నా) = శ్రేష్ఠత

# సగౌరవాంకితం



వేలాది జనులకు (వ్యవస్థాపకులు, నిర్వాహకులు, శాస్త్ర సాంకేతిక నిపుణులు, పారిశ్రామికులు, శ్రామికులు) **"పప్పా"**గా ఖ్యాతులు, రసాయనశాస్త్రంలో నిష్ణాతులు నవతావైతాళికులు, సృజనాశాలి - పరిశ్రమలోను, శ్రమలోనూ, జీవితంలోను శ్రేష్ఠతాసాధకులు, దార్మికులు, మానవతావాది, గాంధేయవాది, అంతేకాక గొప్ప జాతీయవాది - స్వర్గీయ **సీ.సీ. ష్రాఫ్** గారికి సమర్పించుకొంటున్నాను.

# సగౌరవాంకితం



అసంఖ్యాక జనావళికి (విద్యావేత్తలు, ఆచార్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, రేడియో కళాకారులు) **"పితాజీ"**గా మాన్యులు, విశిష్ఠ పరిపాలనా దక్షులు, ప్రముఖ విద్యావేత్తలు, బోధనా విధానంలో నవయుగ వైతాళికులు, సృజనాశాలి విద్యాదాన ప్రచారకులు, మానవతా ప్రేమి– స్వర్గీయ **ముద్దు రామకృష్ణయ్య** గారికి అంకితం.

## విషయసూచిక


| | | |
|---|---|---|
| * | పీఠిక | i |
| * | శ్రేష్ఠతాసోపానపథం | iii |
| * | నాందీప్రస్తావనం | v |
| * | సమర్పణం | vi |
| * | అవతారిక | viii |
| * | నివేదనం | x |
| 1. | నాణ్యత | 1 |
| 2. | సంపూర్ణత | 4 |
| 3. | నిర్దుష్టత | 6 |
| 4. | కచ్చితత్వము | 8 |
| 5. | పరిశుద్ధత | 10 |
| 6. | సార్ధకత | 13 |
| 7. | వ్యయనియంత్రణ | 16 |
| 8. | సరణి | 19 |
| 9. | ఔచిత్యము | 21 |
| 10. | సరళత | 23 |
| 11. | సమయపాలనం | 25 |
| 12. | విశ్వసనీయత | 27 |
| 13. | సంక్షేపత | 29 |
| 14. | అర్ధవంతము | 30 |
| 15. | సమాచార సంగ్రహం | 32 |
| 16. | జాగృతి | 34 |
| 17. | ఏకాగ్రత | 37 |
| 18. | స్పష్టత | 39 |
| 19. | శ్రేష్ఠత ఎందుకు? | 41 |
| 20. | ఏది గమ్యం? | 44 |
| 21. | శ్రేష్ఠత యొక్క భిన్న ముఖాలు | 45 |
| 22. | అంగవిన్యాసం | 46 |

# పీఠిక

**'శ్రేష్ఠతాసోపానపథం'** ఆంగ్లమూలం, మరాఠీ గుజరాతీ భాషాంతరాలు దేశ విదేశాల్లోని ప్రజల మేధాసంపత్తిని సుసంపన్నం చేసినాయి. అలాగే ఇప్పుడు దీని తెలుగురూపం సాభిమానులైన ఆంధ్రప్రదేశ్ వాసులకు లభిస్తున్నది. శతాబ్దాల వలస పాలనలో అణగారిపోయిన మన దేశపు ప్రగతి, ప్రతిభాపాటవాలు స్వాతంత్ర్యానంతరం మెల్లమెల్లగా కోలుకొంటూ ఇటీవలి కాలంలో వేగాన్ని పుంజుకున్నవి. మసకదారులను వదిలివేసి క్రాంతిపథంలో శరవేగంతో పరుగులు తీస్తున్నాయి. అనతి కాలంలోనే మనం అగ్రగామిరాజ్యాల సరసన నిలువబోతున్నాము.

అందరికీ **గురూజీ**గా మాన్యులైన శ్రీ నారాయణ గారు, పాశ్చాత్య 'నిర్వహణాశాస్త్ర' పండితుల బోధనాశైలుల అవధులను అధిగమించి, తమ నిరంతర అధ్యయన అభ్యాస అనుభవ సారాలను అపారమైన భారతీయ విజ్ఞాన సంపదతో మేళవించి అతిశ్రేష్ఠమైన ఈ గ్రంథాన్ని నిర్మించినారు.

**టాం పీటర్స్** మరియు **బాబ్‌వాటర్‌మన్** ప్రభృతులు తమ "In Search of Excellence" (1969)లో **శ్రేష్ఠత**ను "సాధారణమైన కృత్యాలను అసాధారణ ప్రజ్ఞాపాటవాలతో నిర్వహించుట" యేనని నిర్వచించినారు. దీనికి వీరు మూడు సోపానాలను గుర్తించినారు.

- గ్రాహకులపై శ్రద్ధ
- ఉద్యోగులపై శ్రద్ధ
- నవ్యతపై శ్రద్ధ

**గురూజీ** గారు శ్రేష్ఠతకు పద్దెనిమిది సోపానాలను గుర్తించి నిర్వచించినారు. వీనిలోని ప్రతి సోపనమూ అవశ్యమైనదే మరియు సర్వకాల సర్వావస్థలకూ అన్వయించేదే. **గురూజీ** గారు, వారి అనుయాయులమైన మేము ఈ పథాన్నే అనుసరిస్తూ – హెచ్చిన లాభదాయకత, మెరుగైన నాణ్యత, అధికమైన రక్షణ, అందమైన పర్యావరణం, సమగ్రమైన అభివృద్ధి ఇత్యాది రూపాల్లో – మానవ ధర్మాల్లోనూ ఆర్థిక సంప్రదాయాల్లోనూ శ్రేష్ఠతను సాధించగలిగినాము.

విషయ వస్తువు పైన **గురూజీ** గారికి గల అధికారము, బోధనాశైలి, అసంఖ్యాకమైన ఉద్యోగ గణాలకు సులభగ్రాహ్యంగానూ స్ఫూర్తిదాయకంగానూ లభించాయి.

**'విషయ నిపుణుల'** బోధనాశైలిలో ప్రయోజనం–ప్రభావం అంతంత మాత్రంగానే ఉంటాయన్నది మనకు విదితమే.

ఐతే, ఈ గ్రంథంలో అతి సుగమమైన స్పష్టమైన భాషాసరళి, సులభగ్రాహ్యమైన సందేశం, ఉద్యోగులలో సృజనను పెంపొందించి, వారిలో నూతనావిష్కారాలకు ప్రేరణ ఇవ్వగలుగుతున్నాయి.

**గురూజీ** గారి బోధనాశైలి గూడా అతి సామాన్యంగా ఉంటుంది. అనుయాయులతో, 18 అంశాలలో వారు ఎంచుకొన్న అంశాలను బిగ్గరగా పఠనం చేయిస్తారు. ఆ తర్వాత వారిని చిన్న బృందాలుగా ఏర్పరిచి, వారివారి కార్యస్థానాల్లోనే వారి అవగాహనాస్థాయిని పరిశీలిస్తూ వారి పురోగతికి ప్రేరేపిస్తూ ప్రోత్సహిస్తూ ఉంటారు. ఈ ప్రశిక్షణలో అనుయాయులు వారి కార్యనిర్వహణాశైలిలో వచ్చిన మార్పులను, వారికి క్రొత్తగా సంక్రమించిన శక్తియుక్తులను గుర్తించుకొనగలుగుతారు.

విదేశాల్లోని భారతీయులు బుద్ధిజీవులుగాను శ్రమజీవులుగాను పేరుగాంచినారు. అలాగే మన సాంప్రదాయకమైన హస్తకళాఖండాలు, హస్తకళాకారుల నైపుణి అంతర్జాతీయంగా ఖ్యాతమైనవి.

ఐతే, మన వ్యవస్థీకృతమైన పారిశ్రామిక వాణిజ్యసంస్థల్లో పనిచేసే భారతీయులు సైతం, గ్రాహకుల అవసరాలు, ఉత్పత్తి సేవా రంగాల్లో అంతర్జాతీయ ప్రమాణాలకు ఎదుగవలసిన అవసరం ఉన్నది.

ఈ గ్రంథంలోని సందేశాలు **"ఎక్సెల్"**తో పాటు పలు పారిశ్రామిక, వ్యాపార సంస్థలు తమతమ కార్యకలాపాల్లో అంతర్జాతీయ ప్రమాణాలను నెలకొల్పుకోవటానికి ఎంతగానో సహకరిస్తున్నాయి.

ఈ తెలుగు రూపాంతరం మీకు గూడా లాభదాయకమై మీలోని సృజనకు ప్రేరణ ఇస్తుందని నా నమ్మకం.

దీని పఠనం మీకు సంతోషసంపల్లాభాలను చేకూర్చాలని ఆశిస్తూ...

**సురేశ్‌పండిత్**

ముంబయి 18-2-2004.

# శ్రేష్ఠతాసోపానపథం

## శ్రేష్ఠతాకరదీపిక

**"శ్రేష్ఠతాసోపానపథం"** - (సుగమమైన-సులభమైన మెట్లు) మొదట 1987లో, **ఎక్సెల్** సమూహానికి ప్రస్తుత సంయుక్త కార్యనిర్వాహక సంచాలకులు, భావనగర్ విభాగానికి పూర్వ ముఖ్య నిర్వాహణాధికారి యైన శ్రీ దీపేశ్‌బాయి ష్రాఫ్ గారికి ఒక సుదీర్ఘమైన లేఖారూపంలో నిర్మించి ఇచ్చినాను.

1986-87 కాలంలో **ఎక్సెల్** విషమ పరిస్థితులను ఎదుర్కొన్నది. వాటిని అధిగమించి, సంస్థలో నూతనోత్తేజాన్ని జవసత్వాలను తిరిగి నింపవలసిన అవసరం ఏర్పడింది. ఆ ప్రయాసలో ఈ సోపానపథం ముఖ్య భూమిక పోషించింది.

ఈ లేఖ శ్రీ దీపేశ్‌భాయిని ఎంతో ప్రభావితం చేసింది. ఈ అనుభూతిని పరిశ్రమల్లోని తన సహయోగులకు గూడా పంచియిచ్చే సంకల్పంతో, దీన్ని రెండు ముద్రణల్లో వెరసి 4,000 ప్రతులను ప్రచురించియున్నారు. ఆ తర్వాత ఎక్సెల్ వారు నిర్వహిస్తున్న వివిధ క్షేత్రాల్లోని ప్రశిక్షణ కేంద్రాలన్నింటిలో ఒక పాఠ్యాంశం అయింది.

ఈ పుస్తకాన్ని శ్రీ ప్రభాకర్‌తోషార్, శ్రీ రోహిదాస్‌కబాడే గార్లు మరాఠీలో **శ్రేష్ఠతా చా సోపాన్** గా రూపాంతరం చేసినారు. అలాగే గుజరాతీలో శ్రీ హస్‌ముఖ్ ఉపాధ్యాయ గారు **శ్రేష్ఠతానూ సోపాన్** మకుటంతో భావానువాదం చేసినారు.

యష్ పేపర్స్ లిమిటెడ్, ఏసియా బ్రౌన్ బోవరీ లిమిటెడ్, న్యూటన్ కెమికల్స్ అండ్ ఇంజినీరింగ్ లిమిటెడ్ వంటి ప్రముఖ పారిశ్రామిక సంస్థల్లోని ఉద్యోగులు కార్యనిర్వాహకులు ఈ గ్రంథాలను వారి కరదీపికలుగా ఆదరిస్తున్నారు.

ఇప్పటి వరకు మొత్తం 12,000 ప్రతులు ముద్రించటం జరిగింది. పారిశ్రామిక వర్గాల్లోని చాలామంది దీన్ని తమ వ్యక్తిగత పరిష్కార సూచిగా సంప్రదిస్తున్నారు.

ప్రముఖ శహనాయి విద్వాంసులు ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ గారు ఈ గ్రంథాన్ని పరిశీలించినారు. శ్రేష్ఠతాసోపానపథంలో వివరించిన "నాణ్యత నుండి స్పష్టత" వరకు

గల పద్దెనిమిది అంశాలూ సంగీత కళలో శ్రేష్ఠతకు గూడా అన్వయిస్తాయని" ప్రసంశించినారు.

నేను ఆంగ్లంలో వ్రాసిన "విద్యాభ్యాసంలో శ్రేష్ఠత" జీవన సరళిలోని ప్రతి క్షేత్రంలోని 'అభ్యాసం-పరిశ్రమ' లకు అన్వయించగలదని నిరూపించింది. 'నాణ్యత మరియు శ్రేష్ఠత అనే విషయంపై ఆంగ్లంలో "Let Quality and Excellence be Your Signature" పద్య రూపంలో కూర్చినాను. ఇది పలు గోష్టుల్లో, సభల్లో, సమావేశాల్లో ఆదరణీయమైంది.

ఈ **శ్రేష్ఠతాసోపానపథం,** నిరంతర అధ్యయనం, అభ్యాసం, అనుభవం, భాగస్వామ్యాల ద్వారా నా జీవన సరళిలో అతి ముఖ్యమైన భాగంగా రూపొందింది. "అహ్మదాబాద్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్" (ఏ.ఎం.ఏ.) వారు దీని సవరణ రూపాన్ని ప్రచురిస్తున్నందుకు నాకెంతో ముదావహం.

నాయకత్వంలో నైతిక విలువలను నిర్వచిస్తూ ఆంగ్లంలో రచించిన **బాధ్యతాయుతమైన నాయకత్వం : గీతామార్గంలో ప్రయాణం** గ్రంథాన్ని **ఏ.ఎం.ఏ.** వారు గతంలో ప్రచురించి యున్నారు. ఇప్పుడు నిర్మించిన ఈ **శ్రేష్ఠతా సోపానపథం** శ్రమ సంస్కృతిలోని నైతిక విలువలను నిర్వచిస్తున్నది. ఈ విధంగా ఈ రెండు గ్రంథాలు నాయకత్వంలోని, శ్రమసంస్కృతిలోని నైతిక విలువలను నిర్ధారిస్తున్నాయి.

మన భారతీయ కార్యనిర్వాహకులకు మరియు నాయకత్వానికి వారి శ్రేష్ఠతా శిఖరారోహణానికి సుగమమైన ఈ **శ్రేష్ఠతాసోపానపథాన్ని** అందిస్తున్న **అహ్మదాబాద్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్** వారికి కృతజ్ఞతలు తెలుపుకొంటున్నాను.

పాఠకులకు, శ్రేష్ఠతా భాగస్వాములకు శుభాకాంక్షలతో...

**నారాయణ**

దిల్లీ. 29-5-2001.

# నాందీప్రస్తావనం

ప్రతి మానవుడు తన జీవితంలో సాఫల్యాన్ని కోరుకొంటాడు. అతడు ముఖ్యంగా కోరుకొనేవి **శాంతి – సంతోషం – సౌభాగ్యం.** ఈ మూడింటి సాధనకు అతడు కొన్ని మౌలికమైన నియమనిష్ఠలను పాటించవలసి యుంటుంది. ఈ మూలాధార జీవన సూత్రాలను త్రికరణశుద్ధిగా పాటించటం ద్వారా తాను ఆశించిన శాంతి –సంతోషం –సౌభాగ్యాలను సమకూర్చుకోవటమే గాక, తన జీవనయానంలోని అన్ని దశల్లోనూ అన్ని రంగాల్లోనూ **శ్రేష్ఠత** మరియు **ఔన్నత్యాన్ని** సాధించగలుగుతాడు.

శ్రీ నారాయణ గారు యాజమాన్య విధానాల్లోనూ పరిశ్రమల నిర్వహణ ప్రక్రియల్లోనూ నిష్ణాతుడే గాక, గీతాసార పిపాసి గూడా. ఆయన ఆధునిక శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని వేదసారంతో సమ్మిశ్రణం చేసిన ధీశాలి. ఈ రెండింటి సారాలను సంగ్రహించిన ప్రజ్ఞాశాలి. ఈ చిన్న గ్రంథంలో రెండు సారాలను సంక్షేపంగాను సరళంగాను సమకూర్చినారు.

ఈ గ్రంథం ఇద్దరు మహానుభావులకు అంకితమైనందుకు చాలా సంతోషం. మా అన్న గారు శ్రీ సీసీ ష్రాఫ్‌గారు అసామాన్యమైన శ్రేష్ఠతా సాధకులే గాక, గొప్ప మేధా సంపన్నులు, మానవతావాది, ఆత్మవిశ్వాసానికి సాకారులు మరియు జితేంద్రియులు గూడా.

ఈ వ్యాస సమాహారాన్ని శ్రద్ధాసక్తులతో అధ్యయనం అభ్యాసం చేసి, దీనిలోని సందేశాన్ని నిష్ఠతో పాటించిన వారు నిజ జీవితంలో సాఫల్యాన్ని సాధిస్తారని విశ్వసిస్తున్నాను.

**గోవింద్‌జీ సీ. ష్రాఫ్**

# సమర్పణం

నేను 1987 ఆరంభంలో ముఖ్య కార్యనిర్వహణాధికారిగా భావనగర్ వెళ్ళినప్పుడు అక్కడి మా పరిశ్రమలోని పరిస్థితులు విషమంగా తయారై ఉన్నాయి. భావనగర్ విభాగంలో పరిస్థితులను చక్కదిద్ది దాని ఉత్పాదకత లాభదాయకతలను పునరుద్ధరించవలసిన బాధ్యత నాపైనా, నా సహచరబృందంపైనా పడినది.

ఆనాటి సంకట పరిస్థితుల్లో శ్రీ నారాయణభాయి గారు మాకు కొండంత అండగా నిలిచి, అన్ని విషయాల్లోనూ అన్ని దశల్లోనూ తగిన సహాయ సహాకారాలను అందించినారు. అంతేగాక, రాగల సమస్యలను ముందుగానే ఊహించి, వాటిని విశ్లేషించి, సరియైన పరిష్కారాలను సూచిస్తూ మమ్ములను ముందుకు నడిపించినారు. వారు నా వ్యక్తిగత అభివృద్ధి కోసం గూడా ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ వస్తున్నారు.

ఇప్పుడు వారు నాకు రాసిన ఈ లేఖ ఆ ప్రక్రియల్లో భాగమే. దీనిలోని విషయవస్తు **"శ్రేష్ఠతాసోపానపథం"** నాకేగాక, నా సహ కార్యనిర్వాహకుల కందరికీ ఎంతగానో ఉపయుక్తంగా ఉన్నది. అందుకే దీన్ని పుస్తక రూపంలో – నా సహచర కార్యనిర్వాహకులకూ, ఉన్నతాధికారులకూ – కేవలం **ఎక్సెల్**

పరివారానికే గాక అందరికీ సమర్పించుకొంటున్నాను.

ఈ **శ్రేష్ఠతాసోపానపథం** కేవలం వ్యాపార / పారిశ్రామిక వ్యవహారాల్లోని శ్రేష్ఠతకే పరిమితం కాదు. మన జీవనయానంలోని అన్ని అంశాలకూ అన్ని దశలకూ సరియైన మార్గాన్ని చూపించగలుగుచున్నది.

నాపైన ఇంతటి విశేషాదరాభిమానాలను కురిపిస్తున్న మా నారాయణభాయికి ధన్యవాదాలు.

మేము భావనగర్ కేంద్రంలో సాధించిన ఫలితాలు, ఆ ప్రయాసలో మేము ఎదుర్కొన్న అనుభావాలకు పాఠకులు భాగస్వాములౌతున్నందుకు ఎంతో ముదావహం.

ఇప్పుడు మా భావనగర్ విభాగం మా విశిష్ఠ **ఎక్సెల్** సంస్థల సమాహారంలో అతిముఖ్యమైన విభాగంగా ఎదిగినందుకు గర్విస్తున్నాను.

ఈ విజయంలో భాగస్వాములైన మా 'ఎక్సెల్' పరివార సభ్యులందరికీ అభివందనాలు.

శుభాకాంక్షలతో

**దీపేశ్ ష్రాఫ్**

ముంబయి. 5-6-1989

# అవతారిక

చి॥ అజిత్ కు దీవనలు

తమ్మీ,

1994లో ఉద్యోగ వివిమోచనం పొందిన ఈ దశాబ్దకాలంలో అత్యధిక భాగాన్ని 'కాలహరణాని'కే కేటాయించినాను. కొద్ది భాగాన్ని మాత్రం – అదీ నీ ప్రేరణతో – 'సదన్' కార్యక్రమాలలో సద్వినియోగం చేయగలిగినాను.

పూర్వాశ్రమంలో నేనొక సివిల్ ఇంజనీరు మాత్రమే. అంటే, రాళ్ళు, ఇటుకలు ఉక్కు చువ్వలవంటి కఠినమైన దృఢమైన నిర్మాణ సామాగ్రితోనే నా సహవాసం. సుకుమారమైన బాష, సాహిత్యాలతో అంతగా పరిచయం లేనివాణ్ణి. ఎందుకంటే సుకుమారమైన వేవీ నిర్మాణసామాగ్రికి అర్హమైనవి కావు కాబట్టి.

విష్ణుచిత్తుని మాటలో చెప్పాలంటే **ఆరామక్ష్మా ఖననక్రియా ఖరఖనిత్ర గ్రాహితోద్యత్కిణ స్తోమాస్నిగ్ధకరుణ్ణి. ఇతః పురాపఠిత శాస్త్ర గ్రంథ జాత్యాంధుణ్ణి.**

మరి నావంటి వాడు ఒక సున్నితమైన శాస్త్ర గ్రంథాన్ని తెలుగులో చెప్పటం దుస్సాహసమే ఐనా, నీవు కోరినావు కాబట్టి పూనుకొంటున్నాను. ఇది నాపైన నేను చేసుకొంటున్న ఒక ప్రయోగం. ఇది నాకు మొదటి ప్రయోజనం.

నేను నా 65 ఏళ్ళ జీవిత కాలంలో ఒకేసారి – అదీ, సుమారు రెండు దశాబ్దాల క్రితం – గీతా గోవిందామృతాన్ని కొద్దిగా సేవించి యున్నాను. అదిగూడా – జయదేవ ఋషి చెప్పిన "యది విలాస కలాసు కుతూహలం" వరకే. ఇంతవరకు "గీతామృతాన్ని" చవిచూచి యెరుగను.

శ్రీ గోవింద్‌జీ ష్రాఫ్ గారు తమ నాందీ ప్రస్తావనంలో "నీవు ఆధునిక శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని గీతాసారంతో సమ్మిశ్రణం చేసినావని" చెప్పినారు. కాబట్టి అదేమిటో తెలిసికోవాల్సిన అవసరం మొదటిసారి కలిగింది.

నీవు నాకు అప్పగించిన పనివల్ల చేకూరిన మరో ప్రయోజనం:

మొత్తానికి నాకైతే రెండు ప్రయోజనాలు ఇప్పటికే సమకూరినాయి. మరి దీనివల్ల నీకు కలిగిన ప్రయోజనమెంత? నీ సందేశం నీ పాఠకులకు సక్రమంగా చేరగలుగుతుందా? శబ్దదోషాలు, వ్యాకరణదోషాలు నీ సందేశానికి విఘాతం కలిగించ నున్నాయా? వీటిని నీవే పరిశీలించు; సవరించు; సంస్కరించు. (ఏ పనికైనా పునఃపరిశీలనంతో బాటు అన్య పరిశీలనం కూడా అవసరమేనని నీవే చెప్పియున్నావు.)

నీ ప్రయోజనమే నా శ్రమకు ప్రతిఫలం.

నీ అన్న

**శ్యాం**

# నివేదనం

మన నారాయణ గారు, కార్యనిర్వహణలో **శ్రేష్ఠతా** సిద్ధికోసం, ఆంగ్లంలో ఒక చక్కని సోపానపథాన్ని నిర్మించినారు. నారాయణ గారు పారిశ్రామికవేత్తగా, విద్యావేత్తగా, బహుభాషావేత్తగా, బహుముఖ ప్రజ్ఞాశాలిగా, బహుగ్రంధకర్తగా, ఆధ్యాత్మిక చింతనులుగా, వేదవేదాంగ జిజ్ఞాసువుగా ఖ్యాతులు. వీరు బహు విషయవస్తువులపై నిర్మించిన గ్రంథాలు, వాటి మరాఠీ, గుజరాతి, హిందీ, తెలుగు అనువాదాలు దేశవ్యాప్తంగా ప్రతీతములైనవి.

వీరి ప్రస్తుత రచన **శ్రేష్ఠతాసోపానపథం** ఆంగ్లమూలం మరియు దీని మరాఠీ గుజరాతి రూపాలు గూడా దేశ విదేశ ప్రసిద్ధములైనవి. అంతేకాక పలు విద్యాసంస్థల్లో, ప్రశిక్షణ కేంద్రాల్లో పాఠ్యగ్రంథంగా ఆదరింపబడుచున్నది.

భారతేతిహాసం అష్టాదశ పర్వణి. గీతామృతం అష్టాదశాధ్యాయిని. శబరిమలనాథుని కోవెలకు గూడా పద్దెనిమిది సోపానాలు ఉన్నవి. వీని నధిరోహించిన వారికి **సర్వశ్రేష్ఠుడైన** స్వామి సాన్నిధ్యం చేకూరుతుంది. ఈ సాంప్రదాయంలోనే మన నారాయణ గారు తాము నిర్మించిన ఈ శ్రేష్ఠతా పథానికి పద్దెనిమిది సోపానాలను కల్పించినారు.

నారాయణ గారు నిర్వచించిన **శ్రేష్ఠత** మరియు దాని అంగాలు, కేవలం వాణిజ్య, పరిశ్రమ, సేవా రంగాల నిర్వహణకే పరిమితం కాదు. జీవన యానంలో మనం చేపట్టిన ప్రతి వృత్తికీ,

వ్యవహారానికీ ఈ **శ్రేష్ఠత** అవశ్యమే. ఒక ఇల్లాలు తన గృహనిర్వహణలో **శ్రేష్ఠత**ను సాధించినప్పుడు ఆమె ఆ ఇంటి దీపమౌతుంది. ఒక విద్యార్థి విద్యార్జనలో **శ్రేష్ఠత**ను సాధించినప్పుడు అతడు తాను ఆశించిన స్థాయికి చేరుకోగలుగుతాడు; తన వారికి కులదీపకుడౌతాడు.

నారాయణ గారు అందించిన ఈ శ్రేష్ఠమైన సందేశాన్ని సేవాసదన్ కార్యవర్గ సభ్యులు శ్రీ శ్యాంసుందర్ గారు తెలుగులో రూపొందించినారు.

ఈ తెలుగు రూపాంతరాన్ని, మన తెలుగు పాఠకులకు నివేదించే అవకాశం మాకు లభించినందుకు చాలా సంతోషంగా ఉన్నది. ఇది మన తెలుగు వారి శ్రేష్ఠతాసిద్ధికి సుగమమైన సోపానపథంగా ఉపయుక్తమౌతుందని ఆశిస్తున్నాము.

శుభాకాంక్షలతో

**సువర్ణ లక్ష్మణరావు**

(అధ్యక్షులు)

**శ్రీ సీతారామ సేవాసదన్**

మంథిని

తారణనామ సం॥ చైత్ర శు॥ ౧

(21-03-2004)

**శ్రీ దీపేశ్ ష్రాఫ్**
ఎక్సెల్ ఇండస్ట్రీస్ లి.,
భావనగర్

ప్రియమైన దీపేశ్,

శ్రమ పట్ల నీకున్న ఉత్సాహం చిత్తశుద్ధి నన్నెంతో ముగ్ధుణ్ణి చేశాయి. నీవింకా నీ వృత్తి జీవితపు బాల్యావస్థలోనే ఉన్నావు. కాబట్టి ఎన్నో సవాళ్ళను సమస్యలను ఎదుర్కొంటున్నావు. ఐనప్పటికీ, నీవు అనుసరిస్తున్న సమిష్ఠి కృషి విధానం, ఉత్సాహం, దీక్ష, విధాన నిర్ణయ శైలి, సంయమనం, సంఘీభావం, నిజాయితి, నీ సంస్థ యొక్క ఆశయాదర్శాల పట్ల అవగాహన ఇత్యాది నీ సంక్షేమానికీ వృత్తి సాఫల్యానికీ తోడౌతున్నాయన్నది వాస్తవమే.

ఐతే, తగు మాత్రపు సాఫల్యాలు నీ వ్యక్తిత్వపు వికాసానికి అంతగా సరిపోవేమో. వీటితో నీవు సంతుష్ఠుడవు కారాదు. నీ వృత్తి ప్రవృత్తులలో **శ్రేష్ఠత సార్థకత** సాధించాల్సి ఉన్నది. ఈ సాధనే నీకు గమ్యం కావాలి. **శ్రేష్ఠత** మాత్రమే నీ కార్యసిద్ధి విలువను అధికం చేస్తుంది.

నీ ప్రతి సంకల్పం, ప్రయత్నం, ప్రయాస, ఫలితం, స్పందన నీ శ్రేష్ఠతాసిద్ధికి తోడ్పడేవే. నీలోని ఉత్సాహ సంకల్పాలకు నాణ్యత, కార్యదీక్ష, దక్షత, వివేకం సమకూరినప్పుడే నీ నిర్వహణాచాతురి తేజోవంతమౌతుంది. ఇతరులకు ఆదర్శప్రాయమౌతుంది.

మరి, ఈ **శ్రేష్ఠత** అంటే ఏమిటి? నాణ్యతలో అభిగమనం ఎలా సాధ్యం? (మీ పరిశ్రమల సమూహం పేరు **ఎక్సెల్** (శ్రేష్ఠ). దీన్ని సార్థకం చేయటం ఎలాగా? వీటిపట్ల నీకు సరియైన అవగాహన కావాలి. నీ అవగాహనా సౌలభ్యం కోసం **శ్రేష్ఠత** యొక్క స్వరూప స్వభావాలు, దాని సిద్ధికి కావలసిన వనరులూ, ఉపకరణాలూ, వివరిస్తూ **శ్రేష్ఠతాసోపానపథం** పేరుతో ఈ వ్యాస గుచ్ఛాన్ని పంపుతున్నాను. ఈ సోపానాలు నీ వ్యక్తిత్వపు అధిరోహణానికి సహకరిస్తాయని ఆశిస్తున్నాను.

ప్రేమాభినందనలనతో

**నారాయణ**

ప్రియమైన దీపేశ్,

**"శ్రేష్ఠత"** అంటే ఏమిటి? యోగ్యత పరిపూర్ణత యొక్క తారాస్థాయినే **శ్రేష్ఠత** అంటారు. విధి విధానాల్లో మనం ప్రదర్శించే అసాధారణ ప్రజ్ఞాపాటవాలే మన అధిగమనానికి సోపానాలు. శ్రేష్ఠత అపురూపమైనది; అసామాన్యమైనది; మేలిమి బంగారం లాగే అరుదైనది; అభిలషణీయమైనది; ప్రశంసనీయమైనది; సంపత్కరమైనది.

మరి, ఈ **శ్రేష్ఠత**ను సాధించటం ఎలా? మొదట ఈ శ్రేష్ఠత అంటే ఏమిటో తెలుసుకొందాం. దానికి దృష్టాంతాలేవో పరిశీలిద్దాం.

**నాణ్యమైన** సరుకులు, **సంపూర్ణమైన** రూపశిల్పం, **నిర్దుష్టమైన** ఉత్పత్తులు, **కచ్చితమైన** అంచనాలు, **పరిశుభ్రమైన** పరిసరాలు, **సార్థకమైన** విధివిధానాలు, **వ్యయానుకూలమైన** పొదుపైన ప్రక్రియలు, **సక్రమమైన** నిర్వహణ, **ఉచితమైన** కార్యకలాపాలు, **సరళమైన** పరిష్కారాలు, **సమయోచితమైన** స్పందన, **విశ్వసనీయమైన** ఉపకరణాలు, **సంక్షేపమైన** సంప్రదింపులు, **అర్థవంతమైన** చర్చలు, **సమగ్రమైన సమాచార వ్యవస్థ, జాగృతులైన** కార్యవర్గం, **సాంద్రీకృతమైన** శక్తియుక్తులు, **స్పష్టమైన** ఆదేశాలు, ఇవి **శ్రేష్ఠత**కు నిదర్శనాలు.

ముందు ముందు ఈ శ్రేష్ఠతా రత్నాల యొక్క స్వరూప స్వభావాలను సమగ్రంగా పరిశీలిద్దాం. ఇవన్నీ **శ్రేష్ఠతా** సిద్ధికి సహకరించేవే.

# 1. నాణ్యత

**రాశికన్నా వాశిమిన్న. సంపూర్ణ** ఫలప్రాప్తికి ప్రమాణం పరిమాణం రెండూ అవశ్యమే ఐనా, మొదట నాణ్యతకే అగ్రతాంబూలం ఇవ్వాలి.

"ఇది ఇంకా బాగా చేయలేమా?" అని నీవాళ్ళను ప్రశ్నించు.

ఒక కవితకు నాణ్యతను సమకూర్చేవి – మధురమైన భావం, దానికి సరితూగే పదవిన్యాసం, ఈ రెంటికి సమ ఉజ్జీయైన అలంకారాలే. ఒక ప్రసంగం / వ్యాసం / లేఖకు నాణ్యత చేకూర్చేవి వాటిలోని సందేశం, ప్రస్తావన, పరిసమాప్తి విధానాలే. అలాగే ఒక వస్తువు యొక్క ఉత్పత్తికి నాణ్యతను ఆపాదించేవి – నిర్ధారిత ప్రమాణాలకు సమ్మతమైన విధ్యుక్త కార్యనిర్వహణ సామర్థ్యం, దాని దారుఢ్యము, మన్నిక, సంతులమైన రూపురేఖలు, ఇంపుసొంపులు ఇత్యాది విశేష గుణాలే.


వాశి లోపమైన రాశి కేవలం 'దిబ్బ' వంటిదే. నాణ్యత కొఱవైన 'ఉత్పత్తి' వ్యవసాయంలో పండేవి కలుపుమొక్కలే తప్ప, ధాన్యం కాదు. కాబట్టి నాణ్యతను నిర్వచించు; నిర్వహించు. నాణ్యతనే ఆశించు; అందించు. నాణ్యతనే పరీక్షించు; పరిరక్షించు.

1977కు పూర్వం నేనుసైతం పరిమాణవాదినే. ఐతే, నేను 1977 జర్మనీదేశం వెళ్ళటం జరిగింది. జర్మనులు శుద్ధ నాణ్యతా ఛాందసవాదులు (Qualitat !!) వారెప్పుడూ నాణ్యతాసిద్ధి కోసమే పరిశ్రమిస్తారు; పరితపిస్తారు.

అక్కడ వారు నాకిచ్చిన ప్రశిక్షణలో అధికభాగం ప్రమాణికాల, నాణ్యతల నిర్వహణే. (వాళ్ళు నన్ను బాగానే అర్థం చేసుకొన్నట్టునారు.)

పరిమాణ సాధనలో ఒరిగిపడే లాభం స్వల్పకాలికమే. కాని, కాలక్రమాన ప్రమాణాలదే అంతిమ విజయమౌతుంది. కాబట్టి నాణ్యతనే స్వీకరించు. నాణ్యతనే సమర్పించు.

**శ్రేష్ఠతాసుమం**



## నాణ్యత ధృవీకరణకు ప్రమాణికాలు

1. ఉత్పాదన ప్రక్రియల సంవిధానాలు – ఆచరణ విధానాల అధ్యయనం.
2. అవశ్యమైన, ఆచరణయోగ్యమైన, ఆచరణసాధ్యమైన సహేతుకమైన ప్రమాణాల నిర్ధారణ.
3. ప్రక్రియల్లోనూ, రూపకల్పనలోనూ నాణ్యత సహజసిద్ధంగా ఉండేవిధంగా శ్రద్ధ. నాణ్యత అనేది వస్తువులకు పూసేదీ, అతికించేదీ కాదు. అది దానిలో సహజంగా రావాలి.
4. నాణ్యతాస్థాయి పరిశీలన – అంచనా.
5. సవరణలకు, సంస్కరణలకు, సంవర్ధనాలకు తగిన అవకాశం.
6. ఉత్పత్తులు, ఉద్దేశిత ప్రయోజనాలకు అనుగుణంగా సంపూర్ణంగా ఉండుటకు జాగ్రత్తలు.

**నాణ్యతయే శ్రేష్ఠతకు సురక్షితమైన సులక్షణమైన సుగమమైన మార్గం**

# 2. సంపూర్ణత

**సంపూర్ణత, సమగ్రతలు** మనం చేపట్టిన పనిలోని ప్రక్రియలన్నీ నిరాటంకంగా కొనసాగటానికి పూచీనిస్తాయి. అర్ధాంతరంగా నిలిచిపోయినదేదీ **పని**గా పరిగణింపబడదు. ఇది మనకు కేవలం సమస్యగానే మిగిలిపోతుంది. మనకేగాక దాన్ని కొనసాగించి పూర్తి చేయాల్సిన వారికీ జటిల సమస్యగానే తయారౌతుంది. కాబట్టి నీవు ఏ పని తలపెట్టినా, దాన్ని సగంలో నిలిపివేయకు. దాన్ని సంపూర్ణంగానూ సమగ్రంగానూ ముగించు. ఇది నీబాధ్యత. కేవలం నీదే బాధ్యత.

**సంపూర్ణతే** నీ పనికి శోభనూ అందాన్నీ చేకూరుస్తుంది. నీ పని సంపూర్ణమైనపుడు అది ప్రశంసనీయమూ ప్రదర్శనీయమూ అవుతుంది.

ప్రకృతిలోని సకల చరాచరసృష్టి **సంపూర్ణతకు** సాకారమే. ఒక చెట్టు, శాఖ, ఆకు, పూవు పిందె, పండు – ఇవి **సంపూర్ణతకు** నిదర్శనాలు. అసంపూర్ణమైనదేదీ సృష్టిలో మన జాలదు.

**అదఃపూర్ణం – ఇదఃపూర్ణం** ఉపనిషద్వాక్కు. “అది చరమాంకం – సుసంపూర్ణమైనది. ఇది స్వయం సమృద్ధి – సంపూర్ణమైనది”.

నీవు స్వీకరించే ప్రతి వస్తువులోనూ **సంపూర్ణతను సమగ్రతను** పరిశీలించు. నీవు సమర్పించే దానిలోనూ అదే **సంపూర్ణతను** ఆపాదించు. నీవు చేపట్టిన ఏ పనినీ రేపటికోసం వాయిదా వేయకు.

మీ **ఎక్సెల్** ఉత్పత్తులను వినియోగదారులకు విక్రయించేటప్పుడు, ఆయా ఉత్పత్తుల వినియోగక్రమాన్నీ నియమాలనూ సూచించే కరపత్రాన్ని వారికి అందించు. వినియోగదారులకు నీ వస్తువుల సద్వినియోగంలో ఏలాంటి ఇబ్బందులు రాకూడదు.

నీ ఉత్పత్తుల సక్రమమైన పంపిణికి సమగ్రమైన ప్రశ్నాపత్రాన్ని రూపొందించుకో. నీ ప్రతి పనికీ సింహావలోకనం తప్పకుండా ఉండాలి. దాన్ని సంపూర్ణం చెయ్యి.

## సంపూర్ణతకు పరిశీలనాపత్రం

1. నీవు చేపట్టే పనికి సమగ్రమైన కార్యాచరణ పథకం, దానిలోని ప్రతి అంశాలన్నీ, అంగాన్నీ, అవస్థనూ సింహావలోకనం చేసుకోవటానికి ఓ నిర్దిష్టమైన పరిశీలనాపత్రాన్ని రూపొందించు.

2. సంపూర్ణమైన పనులనే స్వీకరించు.

3. సంపూర్ణమైన పనులనే సమర్పించు.

4. **సంపూర్ణత** – అన్ని అంశాల్లోనూ – అంగాల్లోనూ – అవస్థల్లోనూ.

5. నీవు అసంపూర్తిగా వదిలివేసిన పనులకు ఒక జ్ఞాపికను రూపొందించుకో. అది నిన్ను నీపని పరిపూర్ణమయ్యే వరకు వెంటాడుతూనే ఉండాలి.

6. నీ పనికి పరిపూర్ణ రూపం – అనగా పథకం, పూర్వ పార్శ్వ పృష్ఠ శీర్ష దృశ్యాలను ఆరు కోణాలలోనూ ప్రతిబింబించాలి.

సౌందర్యానికి ప్రతిరూపమే సంపూర్ణత

# 3. నిర్దుష్టత

**నిర్దుష్టత** దైవికమైనది; పవిత్రమైనది. లోపం ఎంత స్వల్పమైనదైనా, అల్పమైనదైనా – అది శ్రేష్ఠతకు విఘాత హేతువే. కాబట్టి గుణలోపమైన ఏ వస్తువునైనా విషయాన్నైనా తిరస్కరించు. నీలోని లోపాలనూ లోటుపాట్లనూ ఎప్పటికప్పుడు సరిదిద్దుకోవటానికి ప్రయత్నించు. ఇతరులకూ ఈ విషయంలో సహకరించు.

"యత్కించిద్దోషాస్పదమైనదేదైనా అది దూషితమై తీరుతుందని" **మర్ఫీ** గారి సూత్రం. కాబట్టి దోషకారకమైన ఏ విషయాన్నైనా ఆదరించకు; సమ్మతించకు. అది నీకు ఎప్పుడైనా హాని చేయవచ్చు.

పరీక్షణం దోషాలకు చికిత్సకుని వంటిది. కాబట్టి న్యూనతలను సంశోధించు. రంధ్రాలను అన్వేషించు. శిథిలాలను గుర్తించు. దౌర్బల్యాలను విమర్శించు.

నీవు చేపట్టిన పనుల్లో లేదా నీవు ఉత్పాదన చేసే వస్తువుల్లోని లోపాలపైన, వైఫల్యాలపైన ప్రత్యేకంగా దృష్టి సారించు. వ్యవసాయంలో ఫలసాయం లోపరహితంగా ఉండాలని ఆశిస్తే, దానికి వినియోగించే విత్తనాలు, ఎరువులు, వనరులు గూడా లోపరహితమైనవై యుండాలి.

కార్యకుశలత, సంకల్పం దీక్ష దక్షతల సమ్మేళనానికి ప్రతిఫలమే **నిర్దుష్టతాసిద్ధి.** కాబట్టి **నిర్దుష్టత** పట్ల అభిరుచని పెంపొందించుకో. అభ్యాసంచెయ్యి.

సునిశితమైన పథక రచన, ఆచరణ, మూల్యాంకనం సవరణ సంస్కరణలను నిరంతరం పునరావృతం చేయటం వల్ల, అది నీకు అభ్యాసమౌతుంది.

దోషం - అదెంత అల్పమైనదైనా, స్వల్పమైనదైనా - శ్రేష్ఠతకు విఘాతహేతువే

## నిర్దుష్టతాసిద్ధికి ప్రక్రియలు

1. నిర్దుష్టతకు సమగ్రమైన పథకాన్ని రూపొందించు. ప్రస్తుతం ఉన్న దోషాలను గుర్తించు. భావిలో సంభవించగల దోషాలను ఊహించు. వాటి నిర్మూలనకు మార్గాలను శోధించు. అధునాతన సాంకేతిక శాస్త్రీయ ప్రక్రియలను అన్వేషించు.

2. నవీన ప్రక్రియలను, సంవిధానాలను అనుసరించు. ప్రక్రియల్లోని కాఠిన్యాలను తొలగించు. వాటిలో సరిక్రొత్త లోపాలకు సమస్యలకు తావులేకుండా జాగ్రత్త వహించు.

3. నిర్దుష్టతా పరిమాణాన్ని మదింపుచెయ్యి. నాణ్యతా హామి సప్రమాణికాలకు మాత్రమే వర్తిస్తుంది. ఐతే, నిర్దుష్టతల మూల్యాంకనం దాని అపాదితాల యొక్క గమనిక, గుర్తింపు, హేతువు మరియు పరిణామాలకు వర్తిస్తుంది.

4. మూల్యాంకనం అనంతరం ప్రక్రియల అభివృద్ధికి నిరంతరం ప్రయత్నించు (విధానాలతో సహా).

# 4. కచ్చితత్వము

**కచ్చితత్వానికి** నిర్వచనం – నీయొక్క ప్రతిపాదనలు, పంథకాలు, వాటి అంచనాలు, గణిత గణాంకాలు, నిర్ణయాలు, విచక్షణ, భావి పరిణామాలు, ఫలితాలు ఇత్యాదులు – యదార్థంగా, సహేతుకంగా, సమంజసంగా ఉండుటయే.

కచ్చితత్వం నిరంతర సాధన, అనుభవం మరియు జాగ్రత్తల ద్వారా ప్రాప్తిస్తుంది. కాబట్టి నీ అంచనాల్లోనూ, గణాంకాల్లోనూ ప్రతి అంశాన్ని పరిశీలించు; పరిగణించు. నీ ఉత్పత్తుల విక్రయ మూల్యాన్ని మదింపు చేస్తున్నప్పుడు ఉత్పాదక వ్యయ భారాలతో పాటు నిర్వహణ వ్యయాలను, 'అమాంబాపతు' లనూ పరిగణించాలి. అలాగే ముడిసరుకుల వనరుల వార్షిక / త్రైమాసిక / మాసిక వినియోగ క్రమాలను అవసరాలను అంచనా వేస్తున్నప్పుడు వాటిలో వ్యర్థాలు, నష్టాలు తరుగులు వంటివి గూడా పరిగణించాలి.

నీ గణితాలకు గణాంకాలకు తగిన ఉపకరణాలను (క్యాలికులేటర్లు, కంప్యూటర్లు, కలం, కాగితం వంటివి) ఉపయోగించు. నోటి లెక్కలు, గాలి లెక్కల్లో ఏమరుపాట్లకు పొరపాట్లకు ఆస్కారం ఉండగలదు.

పొరపాట్లను లోటుపాట్లను పునర్విమర్శన అన్యవిమర్శనల ద్వారా సవరింపవచ్చు. నివారింపవచ్చు.

కచ్చితమైన సంవిధానాలను నిర్ణయాలను రూపొందించటాన్ని అభ్యాసం చెయ్యి. ఇవి వాస్తవ స్థితిగతులను నిశితంగా విశ్లేషించటం ద్వారా చేకూరుతుంది. అలాగే నీ అంచనాలను అంతిమ ఫలితాలతో తారతమ్యం చేసుకో.

నీవు నీ కర్మాగారంలోని వివిధ శాఖల్లో విభాగాల్లో రాబోయే ఆరు మాసాల కాలంలో ఉత్పత్తి ఉత్పాదన ఉత్పాదకతలను కచ్చితంగా లెక్కించి అంచనా వేయగలవా?

యదార్థత – వాస్తవికతల వల్ల విశ్వాసము ధైర్యమూ చేకూరుతాయి. నీవు అనేక సమయాల్లో సందర్భాల్లో నీ కచ్చితత్వాన్ని నిర్దుష్టతను నిరూపించుకొని యుండటం వల్ల, నీ ప్రతిపాదనలు, పథకాలు, అంచనాలు, గణాంకాలు, ఇతరులకు విశ్వసనీయమూ సమర్థనీయమూ కాగలవు.

ఎప్పటికప్పుడు నీ కర్మాగారంలో ప్రమాణాలు, నియంత్రణ రేఖలు వాస్తవంగా సహేతుకంగా ఉండేట్టుచూడు. ఈ నాణ్యతాప్రమాణాలు నియంత్రణ రేఖలు - ముడిసామాగ్రి నిలువలు, ఉత్పాదన పరిమాణాలు, ఉత్పత్తి వ్యయాలు, కాలుశ్య నివారణ ప్రమాణాలు ఇత్యాదులకు వర్తించేవి. మన కర్మాగారాల్లో ఈలాంటి విషయాల్లో – వాస్తవ పరిస్థితులకు గణాంక కథనాలకు తారతమ్యం ఉండకపోవటం సర్వసాధారణమే. ఇది ఇతరుల దృష్టిని ఆకర్షించినప్పుడు పరిణామాలను ఊహించుకో!

**యదార్థం!!!** ఇది నీకెంత సంతోషందాయకమో చూడు. ఎల్లప్పుడు యదార్థవాదిగా ఉండటానికి ప్రయత్నించు.

నీవు సంధించే బాణం (మాట, సూచన, ఆదేశం, ఆజ్ఞ) లక్ష్యాన్ని ఛేదించినప్పుడే నీగురి కచ్చితంగా ఉన్నట్టు. కాబట్టి నీ లక్ష్యం, దాని దూరం, దిశ, గాలివాటం, నీ భుజబలం, గురి, ఖచ్చితంగా అంచనావేసి, ఆ తర్వాతే నీ బాణాన్ని సంధించు. గురితప్పిన మాటను తిరిగి రప్పించటం అసాధ్యం. కచ్చితత్వాన్ని పాటించు – శ్రేష్ఠతను సంపాదించు.

కచ్చితత్వం నుండే ఆత్మ విశ్వాసం అంకురిస్తుంది.

## కచ్చితత్వం నిర్ధారణకు పునర్విమర్శనం - అన్యవిమర్శనం

1. నీ గణితాలను గణాంకాలను పునర్విమర్శనం చేసుకో. అన్యవిమర్శనం చేయించు.
2. అన్యవిమర్శనానికి గణాంకనిపుణులను నియోగించు.
3. ఉత్పాదనలకు, ఉత్పాదకతలకు అంచనాలు వేసేటప్పుడు, సామాగ్రి నిర్వహణ, విపణి నిర్వహణ వంటి విషయాలలో ఆయా శాఖలలోని సహయోగులను తప్పకుండా సంప్రదించు. నీ అంచనాల సహేతుకతను నిర్ధారించుకో.
4. అన్య మార్గాల ద్వారా సేకరించిన సమాచారాలను, దత్తాంశాలను ధృవీకరించుకో. అటువంటి సమాచారాల్లో సమస్యాత్మకాలకు ప్రమాద హేతువులకు ఆస్కారం ఉండవచ్చు. కాబట్టి వాటిని నిస్సంకోచంగా నిశితంగా పరిశీలించాలి.

# 5. పరిశుద్ధత

**పరిశుద్ధత** పరమాత్ముని స్వరూపం. పరిశుద్ధమైన కార్యమే పవిత్రమైన **శ్రేష్ఠమైన** కార్యంగా పరిగణింపబడుతుంది.

పరిశుభ్రమైన పర్యావరణం, పరిశుభ్రమైన కర్మాగార కార్యాలయ విభాగాలు, పరిశుభ్రమైన వ్యక్తిత్వం – ఇవి **శ్రేష్ఠతాపథానికి** సోపానాలు. ఆరోగ్యకరమైన సుఖప్రదమైన భవితకు పరిశుభ్రత హామి ఇస్తుంది. **పరిశుభ్రత** తత్కాల పరిమితమైంది కాదు. ఇది నిరంతర ప్రయత్నం; ప్రయాస.

మన నగరాలకు ప్రముఖులు (ప్రధానులు, మంత్రులు, అగ్రనాయకులు, అధికారులు ఇ.) పర్యటనల సందర్భాల్లో మాత్రమే మన పురపాలక యంత్రాంగాలు నగర వీధులనూ, పర్యటన ప్రదేశాలనూ 'ఆఘమేఘాల' మీద పరిశుభ్రం చేయించడం, ఆ తర్వాత యథాతథంగా విస్మరించే వైఖరి మనకు విదితమే.

**పరిశుద్ధతను** మన జీవన విధానంలో భాగంగా చేసుకోవాలి. మన కర్మాగార యంత్రాగార కార్యాలయ గిడ్డంగుల పరిసరాల్లోనూ, లోపలా, ప్రతిదీ శుచిగా శుభ్రంగా ఉంచుకోవాలి. ఇది మన తక్షణ గమ్యమైన శ్రేష్ఠతలో అతిముఖ్యమైన అంశం.

పారిశ్రామిక పరిశుభ్రత (కాలుశ్య నివారణ – నియంత్రణ) అభిలషణీయమే కాదు, అవశ్యమైనది కూడా.

మన పరిశ్రమల్లో స్థాపించిన కాలుశ్య నియంత్రణ యంత్రాలు వ్యవస్థలు మొదట కొంతకాలం వరకు సక్రమంగానే పనిచేసినా, కాలక్రమాన, వాటి నిర్వహణ పోషణ విషయాల్లో నిర్లక్ష్యం కారణంగా వాటి సామర్థ్యం సన్నగిల్లుతుండటం సర్వసాధారణమే. ఈ యంత్ర సామాగ్రికి వ్యవస్థలకు ఉత్పత్తులతో ఉత్పాదనతో నేరుగా ప్రమేయం ఉండదన్న భావనే ఈ నిర్లక్ష్యానికి కారణం.

ఐతే, కొంతకాలానికి పరిస్థితులు ఉపేక్షాస్థాయిని దాటినప్పుడు **షరామామూలు** గా అపరిశుద్ధ వాతావరణం పునరావృతమౌతుంది.

మన కార్యాలయాల్లోని కార్మగారాల్లోని శీతలీకణ యంత్రాలే నిర్లక్ష్యానికి సాక్ష్యం. వీటికి ఉండే వడబోత భాగాలు దుమ్ముధూళితో పూర్తిగా మూసికొనిపోయి అవి పనిచేయటం ఆగిపోయేదాకా వాటిని నిర్ణీత వ్యవధుల్లో శుభ్రంచేయటం లేదా మార్చివేయటం వంటి ఆలోచనే రాకపోవటం నేను చాలాసార్లు గమనించినాను. మనం ఈ సాంప్రదాయాన్ని పూర్తిగా మార్చివేయాలి.

**పరిశుద్ధత** పునరుద్ధరించేది కాదు. అది నిరంతరం స్వభావికంగా నిర్వహించేది.

పైన చెప్పినదంతా బాహ్య గతమైన పరిశుభ్రత మాత్రమే. ఐతే మానవ సంతతికి అనుసరణీయమైన అంతర్గత పరిశుద్ధత పైన ఎంతగానో చర్చించాల్సి ఉన్నది. శ్లాఘించాల్సింది కూడా ఉన్నది.

పరిశుద్ధత ఆరోగ్యప్రదమైన సుఖప్రదమైన జీవనాన్ని ప్రసాదిస్తుంది.

## పరిశుభ్రతకు శుభ్రమైన మార్గాలు

1. మన కర్మాగారాలు, యంత్రాగారాలు, గిడ్డంగులు కార్యాలయల్లో వాటి పరిసరాల్లో పారిశుద్ధ నిర్వహణకు ప్రత్యేక సిబ్బందిని నియోగించాలి. వారిని బాధ్యులను చేయాలి.

2. పారిశుద్ధ నిర్వహణకు పర్యవేక్షణ యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి.

3. పురస్కారాలు, పారితోషికాలు గుర్తింపులు ఇత్యాది ప్రేరకాలతో పారిశుద్ధ నిర్వహణను ప్రోత్సహించాలి.

4. పరిసరాల్లో వ్యర్థపదార్థాలు, చిత్తు, చెత్త చెదారాలు ఏళ్ళ తరబడి పేరుకొని పోనీయరాదు. వీటి నిర్మూలనకు వారోత్సవాలు మాసోత్సవాలు వంటి ప్రత్యేక కార్యక్రమాలను రూపొందించి నిర్వహించాలి.

5. పారిశుద్ధ విధివిధానాలను అభివృద్ధి పరచాలి. ఆదరించాలి; ఆచరించాలి; ఆచరింపజేయాలి.

పరిశుద్ధమైన దేహం → ప్రశాంతమైన మనస్సు → ప్రకాశవంతమైన ఆత్మ

↓ ↓ ↓

**సుఖం → సంతోషం → ఆనందం**

# 6. సార్థకత

మన ఆశయాల ఆపేక్షల సాధనకు అవసరమైన శక్తియుక్తుల ప్రతిరూపమే సార్థకత. ప్రయాస–ప్రతిఫలాల తారతమ్యాల తులామానమే సామర్థ్యము.

ఒక ప్రయోగం, ప్రక్రియ నిస్సార్థకమైనప్పుడు అది మనం ఆశించిన ప్రయోజనాన్ని చేకూర్చజాలదు. సామర్థ్యము లోపించినప్పుడు అది మనం ఆశించిన పరిమాణంలో ప్రతిఫలాన్ని అందింపజాలదు.

ఈ విధంగా, **సార్థకత** ప్రక్రియల ప్రమాణాలకు (నాణ్యతకు) సంబంధించినదైతే – **సామర్థ్యం** ప్రక్రియల / ప్రయోగాల పరిమాణానికి సంబంధించింది. అంటే, **సామర్థ్యం** కార్యక్రమ సంవిధానాలకు సంబంధించినట్లే, **సార్థకత** అపేక్షితాల సాధనకు సంబంధించింది.

మనం సాధారణంగా సార్థకమైన నాయకత్వం, సార్థకమైన నియమ నియంత్రణలు, సార్థకమైన ప్రేరకాలు, ప్రోత్సాహకాలు, సార్థకమైన చర్యలు, స్పందనలు ఇత్యాదినే ప్రస్తావిస్తూ ఉంటాము. వీటితోబాటే, సమర్థవంతమైన కార్యక్రమాలు, సమర్థవంతమైన ప్రక్రియలు, ప్రయోగాలు, సమర్థవంతమైన యంత్ర సామాగ్రి, వనరులు సమర్థవంతమైన సంవిధానాలు, సాంప్రదాయాలు ఇత్యాదినిగూడా చర్చిస్తూ ఉండాలి.

మనం ఎంతో సమర్థవంతంగా ఒక శక్తివంతమైన రసాయన పదార్థాన్ని రూపొందించగలమేమో. ఐతే విపణిలో (వినియోగదారులకు) దాని అవసరం కలుగనప్పుడు, దానివల్ల ఏ ప్రయోజనమూ సిద్ధించనప్పుడు, అది మన సంస్థ యొక్క ఆశయాలకు ఏవిధమైన **సార్థకత** చేకూర్పజాలదు.

**సారాంశం : సార్థకత** సక్రమమైన వస్తువుకూ, **సామర్థ్యమేమో** సక్రమమైన సంవిధానానికి వర్తిస్తాయని స్పష్టమౌతున్నది.

ఒక పరిశ్రమ యొక్క **సార్థకత** – సరియైన ఉత్పత్తుల ఎంపిక, సరియైన పరిమాణాల్లో ఉత్పాదన క్రమము (ఉత్పాదకత), సరియైన సమయంలో, సరియైన విపణిలో, సరియైన పంపిణి విధానాల్లో, సరియైన ధరలు – విక్రయాలు ఇత్యాదులే.

సరియైన విపణి సమాచారం, సరియైన అమ్మకాల పథక రచన మన సంస్థ యొక్క సార్థకతను పెంపొందించగలుగుతాయి.

**కార్యనిర్వహణలో సార్థకత :** పలురకాల పరిస్థితుల్లో పలురకాల వ్యక్తులతో వ్యవహరించేటప్పుడు, ఆయాస్థితిగతులకు అనుగుణమైన కార్యనిర్వాహక సంవిధానాలను రూపొందించుకోవటం మరియు ప్రయోగించటమే. ప్రత్యేకంగా వ్యక్తులకు సంబంధించిన వ్యవహారాల్లో, ఉపయుక్తమైన వివేచన, సంప్రదింపులు, ఉపదేశాలు, ఆదేశాలు, ఆజ్ఞలు, ప్రోత్సాహప్రోద్భలాలు, క్రమశిక్షణ, శిక్షణల వంటివే **సార్థకమైన** కార్యనిర్వహణకు ఉత్తమ సాధనాలు.

ఒక కార్యక్రమంలోని **సార్థకత** దాని యదార్థత విస్తారము స్థాయి, దిశ, పరిమాణము వంటి విశేషాల సమ్మేళనమే.

సార్థకత అపేక్షిత ప్రయోజనాలను చేకూరుస్తుంది.

## సార్థకతకు తులామానాలు

1. సమంజసమైన పనులనే చేపట్టు. ముందు ఈ ప్రశ్నలు వేసుకో! "ఈ పని సమంజసమేనా? ప్రయోజనకరమేనా?" ఈ ప్రదేశం మరియు పరిసరాలు సరియైనవేనా? ఈ పనికి నియోగించిన వ్యక్తి సరియైనవాడేనా? ఈ సమయము సందర్భము సరియైనవేనా? దీనికి వినియోగించే వనరులు సాధనాలు సరియైనవేనా?"

2. సరియైన **విస్తారంలో – పరిమాణంలోనే చెయ్యి :** నీవు చేసే పని సహేతుకమైన పరిమాణ విస్తారాల్లో ఉండితీరాలి. ఇది పరస్పర విరుద్ధమైన పోకడలలో (ఉదా: గిడ్డంగి నిలువల విలువ ఉత్తరువుల విలువ) సమతుల్యాన్ని నెలకొల్పాలి.

3. సరియైన **స్థాయి** లోనే చెయ్యి : విస్తారత ఉత్పత్తి పరిమాణానానికి వర్తించేదైతే, స్థాయి దాని సాంద్రతకు మరియు నాణ్యతకు వర్తిస్తుంది. ఇది ఉత్పాదక వేగ క్రమాన్ని, ఆచరణ స్థాయిని సూచిస్తుంది. కార్య నిర్వాహక విషయాల్లో ఇది మనం ఆశించిన ఫలితాలను రాబట్టడానికి తీసుకొనే నిర్ణయాలు, సమాలోచనలు, సంప్రదింపులకు అన్వయిస్తుంది.

4. సరియైన **దిశ** లోనే చెయ్యి : నీవొక పనిని చేపట్టినపుడు ఇలా ప్రశ్నించుకో! మన సంస్థ ఆశయాలకు మరియు ఉద్దేశాలకు ఏ స్థాయిలో సహకరిస్తుంది? మన సంస్థ యొక్క ఉన్నతాదర్శాలకు ఏమేరకు ఉపకరిస్తుంది? వీటికి సమాధానాలు రూఢిగా ఉంటే, ముందుకు సాగు.

# 7. వ్యయ నియంత్రణ

వ్యాపారోద్యమంలో వ్యయనియంత్రణను పాటించుటే దాని **శ్రేష్ఠత.** ఇది వ్యాపార నిర్వహణకు అత్యంత ప్రధానమూ – అవశ్యమూ కూడా. అమ్మకం ధరలు, వినియోగ సామాగ్రి ముడిసరుకులు యంత్రసామాగ్రి ఉపకరణాలు ఇత్యాది వనరుల వ్యయభారంపైన వ్యయ నియంత్రణ ఉండాలి. ప్రక్రియలు ప్రయోగాల నాణ్యత, సామర్థ్యం, వాశిరాశి, అభివృద్ధి, ఇవన్నీ సమగ్ర వ్యయ నియంత్రణ ఫలితాలే. వనరుల వ్యయ భారంలో ఆదా, ప్రక్రియ విధానాల్లో నాణ్యత మరియు సమర్థతల ద్వారా లాభదాయకత గణనీయంగా అధికమౌతుంది. ద్రవ్య వినియోగంలో దుబారా లేక అతి వ్యయాలను నిరోధించటం ద్వారా ఆర్థికపుష్టి చేకూరుతుంది.

ఐతే ఈ వ్యయ నియంత్రణ కేవలం ఆర్థికపరమైన అంశాలకే పరిమితం కారాదు. మన జీవనశైలిలోనూ, మన మాటలు, చేతల్లోనూ, నడతలోనూ ఈ నియంత్రణ, ఆదా అవసరమే. వ్యర్థమైన వ్యసనాలు అనర్థమైన ఆచార సంప్రదాయాలు మన దరిజేరకుండా నిగ్రహించడమే వ్యయ నియంత్రణ యొక్క సారాంశము.

## వ్యయ నియంత్రణ సాధనాలు:

- **పనిపై అధ్యయనం:** ఇది నీ పని లేదా ఉత్పత్తులకు అవసరమైన వనరుల వినియోగంపైన శాస్త్రీయ దృక్పథంతో చేసే అధ్యయనం.
- **విధివిధానాలపై అద్యయనం:** అర్థవంతమైన, సరళమైన పొదుపైన సమర్థవంతమైన ప్రక్రియలపైన మరియు విధివిధానాలపైన శోధన – అన్వేషణ – ఆచరణ.
- **సమయ వినియోగంపై అధ్యయనం:** జాప్యాలను కాలహరణాలను నివారించి పని సమయంపై నియంత్రణ – ఆదా.
- **ప్రత్యామ్నాయ వనరులపైన అధ్యయనం:** ముడి సరుకులు వినియోగ సామాగ్రి ధరవరలు, సాంకేతిక విశేషాలపైన అధ్యయనం ద్వారా ఖరీదైన వనరులకు ప్రత్యామ్నాయంగా చౌకగా సరసమైన ధరలకు విరివిగా లభించేవి, ఉత్పత్తుల

నాణ్యతతో రాజీలేనివీ, వినియోగ సాధ్యమైనవీ యోగ్యమైనవీ ఐన వనరులను గుర్తింపు – అన్వేషణ – ప్రయోగం.

- **వనరుల నిలువలపై నియంత్రణ:** మనం చేపట్టిన పనులకు లేదా ఉత్పత్తులకు, వాటి ఉత్పాదన పరిమాణాలను, ఉత్పాదక క్రమాన్నీ, స్థాయినీ కూలంకషంగా అంచనా వేసి, వాటికి అవసరమైన వనరుల (వినియోగ సామాగ్రి ముడిపదార్థాలు యంత్రాలు ఉపకరణాలు మొ.) యొక్క పరిమాణాలకు వినియోగ క్రమాలకు అనుగుణంగా నిలువలూ వాటి వినియోగ క్రమాలకు సంతులనం స్థిరీకరణం అతిముఖ్యమైన అంశం. మన కార్యకలాపాలు సంవిధానాలపైన ఆధునిక సాంకేతికపరమైన సశాస్త్రీయమైన దృక్పథం, శోధన విమర్శన అవగాహనల ద్వారా పెట్టుబడులు, రాబడుల (లాభాల)ను స్థిరీకరించగలుగుతాము.

- **వ్యయనియంత్రణకు సరియైన సూచిక లాభదాయకతే!** లాభాలు లేకుండా ఏ వ్యాపారమూ, పరిశ్రమా మనజాలదు. కాబట్టి లాభరహితమైన కార్యస్థానాలను నష్ట హేతువులైన ఉత్పత్తులు, ఉత్పాదనలను మరియు ప్రక్రియలను నివారించు; నిర్మూలించు లేదా – సాధ్యమైన చోట్ల సవరించు; సంస్కరించు.

ఒక ముఖ్యమైన విషయాన్ని గమనించు! క్రమబద్ధమైన కార్యవిధానం, పరస్పర సహకార సమన్వయాల ద్వారా ఆర్థిక నియంత్రణ మరియు వ్యయ నియంత్రణ గణనీయంగా సాధింపగలుగుతాము.

అవ్యవస్థితమైన పనులకన్నా వ్యవస్థీకృతమైన, క్రమబద్ధమైన పనులకు వ్యయభారం తక్కువగా ఉంటుంది. సమన్వయ లోపం వల్ల పనిభారం పెరుగుతుంది. సమన్వయ సహాకారాలవల్ల పనిభారం తగ్గుతుంది.

**కార్యనిర్వాహకులకు వారి సామర్థ్యానికి సార్థకతకు ఆర్థిక, వ్యయ నియంత్రణల పట్ల అవగాహన ఎంతో అవసరం.**

ఆర్థిక నియంత్రణ (వ్యయనియంత్రణ)ల సారాంశం
నిరర్థకమైన సంవిధానాల నివారణ నిర్మూలనమే.

## వ్యయనియంత్రణకు చిట్కాలు

1. పెట్టుబడుల అంచనాలకు సమగ్రమైన పథక రచన, అంచనావ్యయాలపై పర్యవేక్షణ, సమీక్ష, ఆర్థిక నియంత్రణ ఇత్యాదులు వ్యయనియంత్రణకు ఎంతో అవసరం.

2. సార్థకమైన సమర్థవంతమైన ప్రక్రియలు అనూచారాలు లాభాల వృద్ధికి సహకరిస్తాయి.

3. కార్యవర్గాల మధ్య, కార్య స్థానాల మధ్య సముచితమైన సమన్వయం – సహాయ సహాకారాలు రూపొందించాలి.

4. అధిక కార్మిక సముదాయంకన్నా అల్పసముదాయమే ఒకవిధంగా మెరుగైనది. మితిమీరిన కార్మికగణం వల్ల పని సామర్థ్యం, కార్యన్విహణలో నియంత్రణ, పర్యవేక్షణ కుంటుపడుతాయి.

**నియంత్రణ అన్ని అంశాలకూ అంకాలకూ అంగాలకూ**
**అవశ్యమే – అనుసరణీయమే.**

# 8. సరణి

**సరణి** అనగా సంవిధానాల అనుక్రమము. **సరణి** యోగ్యమైన పరిష్కారము. **సరణి**యే క్రమశిక్షణ. **సరణి**యే ఆదేశము. **సరణి**యే ఆజ్ఞ. **సరణి**యే పరంపర. **సరణి**యే ప్రాధాన్యాల క్రమీకరణము. వ్యవహారసరణి బాగున్నప్పుడు ప్రతి విషయమూ స్వాధీనంలో ఉంటుంది. అధికారుల ఆజ్ఞలు తప్పించుకోలేనివి. మన కార్యకలాపాలు వ్యవహారాలు సక్రమమైన యోగ్యమైన సన్నివేశాలకు అనుగుణంగా ఉండాలి.

**సరిణయే శ్రేష్ఠత.** సరణి భంగమైనపుడు పరిస్థితులు అధ్వాన్నంగా మారిపోతాయి. కాబట్టి క్రమభంగాన్ని నివారించు. ప్రతి విషయమూ సరణికి అధీనమై ఉండాలి. ప్రతివారు సరణిని నిర్వహించాలి – సంరక్షించాలి.

సరణిపైన అభిరుచి అభ్యాసాలు వ్యక్తిగతమైనవే కాక, సంస్థాగతమైనవి కూడా. **ట్రాన్స్పెక్** (Transpec) వ్యక్తిగత సంవిధానాన్ని ఒకే వాక్యంలో కేవలం మూడు పదాల్లో నిర్వచించింది. **ప్రీతి మరియు సరణి. ప్రీతి** శబ్దంలో "నీవు కోరునది నీకు సంస్థ ద్వారా లభించునది" ఇమిడి యున్నాయి. **సరణి** శబ్దంలో "సంస్థ నీ నుండి ఆశించేది" ఇమిడి యున్నది.

కార్యకలాపాల్లో కార్యనిర్వహణలో సరణి సక్రమంగా ఉంటే అది నీకు ప్రశాంతినీ సంతృప్తినీ అభివృద్ధినీ ప్రసాదిస్తుంది.

ప్రఖ్యాత కార్యనిర్వహణాదక్షుడు, ఫ్రాన్స్ దేశీయుడైన "హెన్రీఫోయర్" గారు సంస్థాగత కార్యసిద్ధికీ సాఫల్యానికీ సహకరించే పద్నాలుగు అంశాలను **సరణి**లో పొందుపరచినారు.

నీ కార్యకలాపాలకు ప్రాధాన్యాల సరణిని రూపొందించు. ప్రతి విషయమూ, అంశమూ సరియైన **సరణి**లో ఉండాలి.

నీ ఉత్పత్తులకు ఉత్పాదన, ఉత్పాదకతలకు సంబంధించిన సమాచారానికి సరణిని రూపొందించు. నష్టాలను వాటి హేతువులను సరియైన సరణిలో క్రోడీకరించు; విశ్లేషించు.

*సరణి విచలించినపుడు పరిస్థితులకు విఘాతమే.*

## సక్రమమైన సరణికి అనుసరణీయ మార్గాలు

1. నీ కార్యకలాపాలకు విధివిధానాలకు **సరణి** అతి ముఖ్యమైన విషయమని గుర్తించు.

2. క్రమభంగాలను అక్రమాలను సకాలంలో గుర్తించు; నివారించు.

3. సరణిని నిర్వహించు; ప్రోత్సహించు. ఏ పరిస్థితులలోనూ అడ్డదారులను దాటివేతలను సహించకు.

4. సరణిని గౌరవించు; అభిమానించు; అభిలషించు.

5. ఇతరులు గూడా సరణిని గౌరవించే విధంగా అనుసరించే విధంగా ప్రోత్సహించు.

# ౭. ఔచిత్యము

సరియైన కార్యకలాపాలను విధివిధానాలను సరియైన సమయంలో సరియైన క్రమంలో సరియైన పరిమాణాల్లో నిర్వహించుటే **ఔచిత్యము.** ఔచిత్యమనగా వివిధ వస్తువులను వివిధాంశాలను సమపాళ్ళలో సంయోగం చేయడమే. **ఔచిత్యాన్ని** పాటించితే అసమతుల్యానికి తావుండదు.

**ఔచిత్యమనగా** అన్ని విషయాల్లో అన్ని సందర్భాల్లో వ్యక్తులందరికీ ఒకే కొలమానాన్నీ ప్రమాణాన్నీ ఉపయోగించడమే. సమభావము లేక సమాదరణమనగా వ్యక్తుల యొక్క అనుష్ఠానాలకు కార్యకుశలతలకు నిష్పక్షపాతంగా ఒకే తులామానాన్ని వినియోగించడమే.

ఒక నిర్వాహకుడు తీసుకొనే చర్యలు ప్రతిచర్యలు సరియైన స్థాయిలో ఉండాలి. కార్యకర్తల్లో కార్మికుల్లో ఎవరైనా తప్పులు, పొరపాట్లు చేసినట్లైతే వాటిని సరిదిద్దుకోవటానికి సరియైన అవకాశం ఇవ్వాలి. అలా అవకాశం ఇచ్చినప్పటికీ వాటిని మాటిమాటికీ పునరావృతం చేస్తున్నప్పుడు వారిని తగిన రీతిలో, తగిన స్థాయిలో హెచ్చరించటం – శిక్షించటం. ఇవి **ఔచిత్యానికి** ఉదాహరణం.

సరియైన వారికి సరియైన ప్రోత్సాహకాలను ప్రతిఫలాలను ప్రేరకాలను నిరాకరించడం గూడా అనుచితమే. నీ వివేకానికి, విచక్షణకు ఔచిత్యంతో సంబంధం ఉన్నది. పరిస్థితులను యథాతథంగా సమంజసంగా వివేకించి, విశ్లేషించి వాటికి సరిగా స్పందించుటే **ఔచిత్యము.**

**ఔచిత్యం** ఒక యోగం. శ్రేష్ఠతాసిద్ధికి ముఖ్యమైన ఉపకరణం. దీని సాధనకు క్రమశిక్షణ, దీక్ష, దృఢచిత్తము, ప్రయాస ఎంతో అవసరం.

ఇక్కడ ప్రతిభా పురస్కారాలను ఉదాహరణగా తీసుకొందాం. ఈ రకమైన యోచనలు యోజనలు పారిశ్రామిక, వాణిజ్య సంస్థల్లో పరిపాటి. ఇవి కార్యకర్తల, కార్మికుల ప్రతిభా పాటవాలను నడతను గుర్తించి ప్రేరేపించటానికి ఉద్దేశించినది. ఐతే, ఈ సదుద్దేశం కాలక్రమంలో **ప్రసాదాల పంపిణి** గా రూపాంతరం చెంది యుండటం విదితమే. అంటే ప్రతివారినీ (వారివారి ప్రతిభా ప్రదర్శనంతో సంబంధం లేకుండా) ఏదోవిధంగా సంతుష్ట పరుచుటే సాంప్రదాయమై పోయింది.

ఒక ఔచిత్యంతో ప్రారంభించిన లక్ష్యం కాలక్రమాన గురితప్పిపోతున్నది. ఇదిగో! దీన్నె నివారించాలి.

**అదేశకాలే యద్దానమపాత్రేఽ భ్యశ్చ దీయతే**
**అసత్కృత మవజ్ఞాతం తత్తామసముదాహృతం**

(గీత అ.17–శ్లో.22)

వ్యక్తులతో వ్యవహరించే సమయంలో వారియొక్క శైలి స్థాయిలను గుర్తించి ఉచితరీతిలో వారితో సంప్రదించాలి. **"ఇచ్చుకో – పుచ్చుకో"** సూత్రం ఔచిత్యానికి హామి. ఈ సూత్ర ప్రయోగం ద్వారా భిన్న వర్గాలమధ్య సంయమన – సద్భావాలను పెంపొందించవచ్చు.

**యుక్తాహార విహారస్య యుక్త చేష్టస్య కర్మసు**
**యుక్త స్వప్నావ బోధస్య యోగోభవతి దుఃఖహా**

(గీత అ.6–శ్లో.17)

ఉచితమైన తిండి నిద్ర శ్రమ విశ్రాంతి యందు అభ్యాసము కలిగినవాడు యోగాభ్యాసము ద్వారా భౌతికమైన బాధల నుండి విముక్తుడౌతాడని గీతావాక్యము.

అన్ని సమయాల్లోనూ సందర్భాల్లోనూ **ఔచిత్యం** కష్టసాధ్యమే. ఐతే దీన్ని సంపాదించుటే మానవులు సాధించగలిగిన **శ్రేష్ఠత.**

సాధనమున పనులు సమకూరు ధరలోన.

ఔచిత్యాన్ని పాటించటం ద్వారా అసమతుల్యాన్ని నివారించవచ్చు.

## ఔచిత్యానికి అనుసరణీయాలు

1. గుర్తుంచుకో! **అతీ సర్వత్ర వర్జయేత్.** మితిమీరుట మితితప్పుటకు హేతువే. అపరిమితమైనదేదీ **శ్రేష్ఠత** కాజాలదు.

2. అలాగే అత్యల్పమైనదైనా అనర్థమైనదే. కొఱత ఎంతైనా, సామర్థ్యాన్ని చేకూర్పజాలదు.

3. అపరిమితానికీ అత్యల్పానికీ విభజనరేఖయే **ఔచిత్యము.** ఇదే సరైన మార్గము.

# 10. సరళత

నీ కార్యకలాపాలను సరళంగాను సామన్యంగానూ రూపొందించు. కఠినమైన సమస్యలకు సులువైన పరిష్కారాలను అన్వేషించు.

సమస్యాత్మకత నుండి సందిగ్ధత ఉత్పన్నమౌతుంది. **సరళత** నుండి సరసత లభిస్తుంది. **సరళత** చవుకైనది. (వెలసరసం – ఫలమధికం). కాబట్టి నీ పనులలో, ఉత్పత్తులలో అనవసరమైన అలంకారాలను ఆడంబరాలను తగ్గించు. **సరళమైనదే సుందరమైనది. సరళతయే శ్రేష్ఠత.** "సాధుజీవనం – ఉన్నతాదర్శం" మన సనాతన ధర్మసూత్రం. క్లిష్టపరిస్థితుల్లో వివేకాన్ని ఆశ్రయించు. సమస్యా రహితమైన వివాదారహితమైన పరిస్థితులు సహజ వివేకం, వివేచనం ద్వారా సమకూరుతాయి. వివేకం సాధారణమైనది; సరళత అపురూపమైనది.

అవక్రమూ సుగమమూ ఐన మార్గానుసరణమే సరళత. సరళత ద్వారా శాంతి సాధ్యమౌతుంది. శ్రేష్ఠులైన సాధకులందరూ అంతిమంగా **సరళత**నే సమాశ్రయిస్తారు. కావున నీ అవసరాలను, ఆపేక్షలను అగత్యాలకే పరిమితం చేసుకో.

శ్రీరామకృష్ణులు, వివేకానందులు, గాంధీజీ, లాల్‌బహదూర్‌శాస్త్రి మరియు శ్రీ కే.సీ. ష్రాఫ్ వంటి మహనీయులంతా తమ జీవితాలలో సరళతను అనుష్ఠించటం ద్వారా శ్రేష్ఠతను సాధించగలిగినారు.

శ్రేష్ఠతా సాధనకు అధికమైన పెట్టుబడులేవీ అవసరం లేదు. అతి **సరళమైన** విధివిధానాలు సామర్థ్యం ద్వారానే సాధింపవచ్చు.

మీ చిన్నాయన గారు శ్రీ సీ.సీ. ష్రాఫ్ గారు, రసాయనశాస్త్ర రంగంలో అతి సరళమైన సాధారణమైన సంవిధానాల ద్వారానే ఎన్నో అగమ్యాలను సునాయాసంగా అధిగమించగలిగినారు.

అలాగే మా మేనమామ శ్రీ ముద్దు రామకృష్ణయ్య గారు విద్యారంగంలో "విద్యాదానం" వంటి సరళమైన ఉద్యమాల ద్వారానే ఉన్నత శిఖరాలను అధిరోహించగలిగినారు. వీరు తమ విద్యాదానోద్యమంలో భాగంగా తమ విద్యార్థులందరిచేత "ఒక్కొక్కరు - ఇద్దరేసి" నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చుటకు శపథాలు చేయించినారు.

మహాత్మాగాంధీ గారు దేశ స్వాతంత్ర్య సముపార్జనం కోసం ఉప్పు సత్యాగ్రహం వంటి సరళమైన ఉద్యమాల ద్వారానే తమ ఆశయాన్ని సాధింపగలిగినారు.

# సరళమే సుందరము

## సరళ మార్గము

1. అనవసరమైన అసంగతమైన అలంకారాలను నివారించు. "అవి అనివార్యములా?" అని ప్రశ్నించుకో.

2. నీ సూచనలు, సందేశాలు ఆదేశాలు **సరళం**గాను స్పష్టంగాను ఇతరులకు సుగ్రాహ్యంగాను ఉండేలా చూడు.

3. నీ సంబోధల్లో, సంభాషణల్లో సంప్రదింపుల్లో మర్యాదాపూరకమైన వాక్ప్రయోగాలు (దయచేసి, కృతజ్ఞతలు, సరేనండి, ఔనండి వంటివి) నిజాయితిగా అతి **సరళంగా** ప్రయోగించు. ఇవి నీ వ్యక్తి వికాసానికి సహకరిస్తాయి.

4. అతి **సరళమైన** ఉన్నతమైన జీవనసరళిని పెంపొందించుకో.

5. నీ కార్యకలాపాల్లోను, వాటి ప్రక్రియా ప్రయోగాల్లోను **సరళమైన** విధానాలను రూపొందిచు; ఆచరించు.

# 11. సమయపాలనం

సరియైన పనిని సరియైన సమయంలో సరియైనకాలంలో నిర్వహించుటయే **సమయపాలనం.** అట్టి **సమయపాలనమే శ్రేష్ఠత.** "కాలము కడలితరంగము ఒకరికోసం నిరీక్షించవని" ఆంగ్లంలో నానుడి. సమయమే ఒక గణాంకవేత్త.

ధనము – ఇంధనముల వలెనే సమయం కూడా ఆదా చేయదగినది, వెచ్చించదగినది; వ్యర్థంచేయదగినది; సద్వినియోగం చేయదగినది మరియు పెట్టుబడి చేయదగినది. కాబట్టి సమయమూ సంపద రూపమే.

కార్యనిర్వాహకులకు, కార్యకర్తలకు, కార్మికులకు సమయమే ఒక అమూల్యమైన మూలవనరు. ఒక ముడిసరుకు లేదా ఒక సామాన్యమైన ఉపకరణం కొఱతవల్ల నీ ఉత్పాదనకు ఒక రోజు వరకు అంతరాయం కలుగవచ్చు. "ఒక చీల లేమి కారణంగా ఒక రాజ్యమే పోయిందని" ఆంగ్ల వాచకం లోని పాఠంలో చదివియున్నాము. ధనం కోల్పోయినా తిరిగి సముపార్జింపవచ్చు. కాని కాలహరణాన్ని తిరిగి పొందలేము. **సమయపాలనం** సమన్వయానికి సహకారానికి సారమైనది. కాబట్టి నీ పనులన్నిటికీ సమయబద్ధత అవశ్యం.

సమయానుసారమైన పారితోషికములే సరియైన బహుమానములు. కాలాతీతమైన పదోన్నతి, తిరస్కరించిన పదొన్నతి వంటిదే. కాలహరణం సార్థకతకు సామర్థ్యానికి శత్రువు వంటిదే. కాలయాపన ఫలితాల మూల్యాన్ని నేరుగా హరించివేస్తాయి.

ఒక కుట్టు పది కుట్లను నివారిస్తుందని ఆంగ్ల సూక్తి. కాబట్టి కాలానుగుణమైన స్పందన వల్ల శ్రమ సమయము రెండూ కలిసివస్తాయి.

సమయమే ఒక గొప్ప న్యాయ నిర్ణేత; నిష్పక్షపాతి. అది ఎవరినీ ఆదరించదు; క్షమించదు. ప్రతివారికీ దినానికి 1440 నిముషాలే. గొప్ప కార్యసాధకులకు దీర్ఘ సమయాల అవసరం ఉండదు.

మన ఆదిశంకరులు, వివేకానందులు, గణితశాస్త్రవేత్త రామానుజన్ వంటి మహనీయులంతా అతి పిన్నవయసులోనే మహోన్నత శిఖరాలను అధిరోహించి, ఆదర్శనీయులూ, చిరస్మరణీయులు ఐనవారు.

కాబట్టి సమయాన్ని నీ పెట్టుబడి (మూలధనం)గా వినియోగించు. నీవింకా యువకుడవు. నేను నీ వయసులో ఉన్నప్పుడు శ్రేష్ఠతను గురించి, దాని విషయ విశేషాల గురించి ప్రబోధించటానికి నాకు శ్రేయోభిలాషులు గురువులు ఎవరూ లభించలేదు.

నీవద్ద 'కాలపు నిలువలు' సమృద్ధిగా ఉన్నవి. వాటిని సద్వినియోగం చేసుకో; సార్థకం చేసుకో. కాలము దృఢమైనది, పరిమితమైనది. దీని గమనము నిరంతరమైనది. నీ జిజ్ఞాసకు ఇదే మంచి తరుణము. కాబట్టి వీలైనంత, సాధ్యమైనంత లబ్ది పొందు. నీ సాధనలో అతిశయించు.

## సమయపాలనమే సమన్వయానికి సాకారం.

### సమయ 'సూచిక'

1. నీ కార్యస్థానంలో వలసినంత సమయాన్ని వినియోగించు.
2. నీ సహచరులకోసం తగినంత సమయాన్ని వెచ్చించు.
3. నీ అనుచరులకోసం తగినంత సమయాన్ని కేటాయించు.
4. నీ అభిరుచులకోసం తగినంత సమయాన్ని వెచ్చించు.
5. నీ కుటుంబ సభ్యులకోసం తగినంత సమయాన్ని వెచ్చించు.
6. నీకోసం, నీ విశ్రాంతికోసం, నీ మనోల్లాసంకోసం తగినంత సమయాన్ని కేటాయించుకో.
7. నీ జిజ్ఞాస అభివృద్ధి కోసం తగినంత సమయాన్ని వెచ్చించు.
8. సమయాన్ని సద్వినియోగంచెయ్యి. ఆదాచెయ్యి. వ్యర్థం చేయకు.
9. సమయానుకూలమైన ఫలితాలను సాధించు.
10. సమయోచితంగా స్పందించు. సమయోచిత నిర్ణయాలు తీసుకో.
11. సమయోచితంగా సంభావించు; హెచ్చరించు.

# 12. విశ్వసనీయత

**విశ్వసనీయతయే** ధనము. అవిశ్వసనీయతే ఋణము. ఒక యంత్రం నిరాటంకంగా చిరకాల మన్నికతో స్థిరమైన సామర్థ్యంతో పనిచేయగలిగినప్పుడు అది **విశ్వసనీయ**మౌతుంది. ఒక కార్యనిర్వాహకుడు – కార్మికుడు తనకు అప్పగించిన విధులను బాధ్యతలను సక్రమంగా, ఏవిధమైన ఆటంకాలు సమస్యలు సృష్టించకుండా, నిజాయితిగా నెరవేర్చినప్పుడు అతడు **విశ్వాసపాత్రు**డౌతాడు. విశ్వసనీయులే ఆధారపడదగినవారు. క్లిష్ఠ సమయాల్లో విశ్వసనీయత కీలకమౌతుంది. విషమ సమయాల్లోనే విశ్వాసానికి గుర్తింపు ఉంటుంది.

అందుకే **విశ్వసనీయులైన** 'సరఫరాదారు'లను ఎంచుకో; రూపొందించుకో. విశ్వాసపాత్రులైన సహాయకులను అనుచరులను గుర్తించు. విశ్వసనీయులైన స్నేహితులతోనే సహవాసం చెయ్యి.

నీవుగూడా విశ్వాసపాత్రునిగా నిరూపించుకో. నీ వాగ్దానాలను నెరవేర్చుటకు ప్రయత్నించు; పరిశ్రమించు. విశ్వాసనీయుడు ఓడలకు లంగరువంటివాడు.

నీవుగూడా నీ వినియోగదారులకు పంపిణీదారులకు నమ్మదగిన సరఫరాదారుగా నిరూపొంచుకో. వారికి నీ అమ్మకాలవల్ల ఏ కష్టనష్టాలు రాకుండా జాగ్రత్త వహించు.

నీవు చేసుకొనే ఒప్పందాల్లో నీ వంగీకరించిన వాగ్దానాల్లో వాస్తవికత సాంప్రదాయకతలను పెంపొందిచుకోవటమే నీ **విశ్వసనీయత**లోని అసలు రహస్యం. సాధ్యాసాధ్య విచక్షణతో నీవు నెరవేర్చగలిగిన దాన్నే ఒప్పుకో. వీలైనంత వరకు నిజాన్నే చెప్పు. అది పూర్తిగా సాధ్యపడదని భావించినప్పుడు కొంత 'శేషాన్ని' ఓరను కేటాయించుకో. అంటే, నీవు వందశాతం ఉత్పాదన లేదా పంపిణికి ప్రయత్నిస్తున్నప్పుడు దానిలో తొంబది శాతానికే ఒప్పందం కుదుర్చుకో. ముందు నీ ఉత్పాదక సామర్థ్యాన్ని యదార్థంగా అంచనా వేసుకో; నిర్ధారించుకో. ఆ తర్వాతనే వాగ్దానం చెయ్యి; నిలుపుకో.

**అవిశ్వసనీయతే చేటు.**

## విశ్వసనీయత నియమావళి

$$\text{విశ్వసనీయతా భాజకము} = \frac{\text{నెరవేర్చిన వాగ్దానాల సంఖ్య}}{\text{ఒప్పుకొన్న వాగ్దానాల సంఖ్య}}$$

ని1. ఒప్పుకొన్న వాగ్దానలన్నింటినీ సంపూర్ణంగా నెరవేర్చు.

ని2. నెరవేర్చలేని వాగ్దానాలను చేయకు.

ని3. ఐతే వాగ్దానాలను చేయటానికి సంకోచించకు. తప్పించుకోజూడకు.

# 13. సంక్షేపత

**సంక్షేపతయే శ్రేష్ఠత.** సంప్రదింపులు, సందేశాలు, చర్చలు సంక్షేపంగా సమగ్రంగా ఉండుటయే శ్రేష్ఠము. **సంక్షేపత** విస్తీర్ణతకాన్న ఎంతో సార్ధకమైనది ప్రభావపూరకమైనది.

మన కీ॥శే॥ వల్లభ్భాయి పటేల్ గారు, గౌ॥ జీ.సీ. ష్రాఫ్ గారు "No Nonsense Management" (నిర్ధకత – అసందర్భత లేని కార్యనిర్వహణ) అనే గ్రంధం – ఇవి సంక్షేపతకు చక్కని నిదర్శనాలు.

టన్నులకొలది సందేశాలను సంక్షిప్త సమాచారంగా మార్చి, చిన్నచిన్న పొట్లాలలో అందించగలిగిన చతురతకు ఇది ఉదాహరణ.

అసలు విషయానికి వద్దాం. ఖండితంగా ఉండు. కచ్చితంగా ప్రవర్తించు. అస్పష్టంగా, డొంకతిరుగుడుగా ఉండకు. నీవు, నీ మాటలు, చేష్టలు, ఆలోచనలు ఋజువుగా ముక్కుసూటిగా ఉండాలి. నీ సందేశాన్ని / ఆదేశాన్ని స్పష్టంగా నిష్కర్శగా ముగించు.

### సంక్షేపంగా మెఱుగు.

## సంక్షేపంగా సమాచార నిర్వహణ

1. కుశల ప్రశ్నలు.
2. చిన్న పరిచయ వాక్యాలు.
3. విషయాలను / సమస్యలను చాలినంతగా వివరించు.
4. ప్రత్యామ్నాయాలను విశ్లేషించు.
5. నీ విచక్షణలో ఉత్తమమైన ప్రత్యామ్నాయాన్ని సూచించు.
6. ఎదుటివారి నుండి ఏమి ఆశిస్తున్నావో విశదపరుచు.
7. ధన్యవాదాలతో ముగించు.

# 14. అర్ధవంతము

మనం ఇతరులతో సంభాషించేటప్పుడు, చర్చించేటప్పుడు మన భావాలను అర్థాలను శబ్దవిన్యాసంతో ప్రకటిస్తూ ఉంటాము. తద్వారా ఒక సంకేతాన్ని లేక ఒక సందేశాన్ని అందజేస్తాము. ఆ సందేశం మౌఖికంగా గాని, వ్రాతరూపంలో గాని ఉండవచ్చు.

భావ వ్యక్తీకరణం ఒక కళ – సృజన. ప్రతి సందేశానికి రెండు అవస్థలు ఉంటాయి. అవి సంకేతం – శబ్దం. మనం రేడియోలో ఒక పాట వింటున్నప్పుడు ఆ పాటలోని సంకేతం / సందేశం శబ్దంలో ఇమిడి ఉంటాయి. ధ్వని అర్ధరహితమైన శబ్దం. ఇది శ్రావ్యతలేనిదిగూడా. మన సంభాషణల్లో ప్రసంగాల్లో సంకేతాలను పదాలను సమ్మిశ్రణం చేస్తూ ఉంటాము. శబ్దం సంకేతంకన్నా తక్కువ నిష్పత్తిలో ఉండాలి. మన లేఖలు లేదా టెలెక్ / ఫాక్స్ వంటి సాధనాల ద్వారా సందేశాన్ని పంపేటప్పుడు ఆ సందేశం **అర్ధవంతంగాను** స్పష్టంగాను, దానిని అందుకొనే వారికి సులభ గ్రాహ్యంగాను ఉండే విధంగా చూడాలి. భావశిల్పం, దాని వ్యక్తీకరణకు సరిపడే పదవిన్యాసం, సారాంశం, ప్రస్తావనం ముక్తాయింపు ఇత్యాదులు నీ సందేశం గ్రాహకులకు సరళంగా స్పష్టంగా ప్రభావజనకంగా అంది తీరాలి.

**అర్ధవంతమైన** సందేశానికి గీటురాయి, దానిలో మార్పు చేర్పులకు తొలగింపులకు తావు లేకపోవటమే.

మనం ఒక సందేశానికి రూపకల్పన చేసేటప్పుడు దానికి వాడే పదాలు, వాక్యాలు, పరిచ్ఛేదాలు ఏవైనా (భావానికి విఘాతం లేకుండా) ఏరివేతలకు అవకాశం ఉన్నదా? పరీక్షించుకోవాలి.

మార్పుచేర్పులకు ఏరివేతలకు ఆస్కారమున్నదని తేలితే ఆ సందేశానికి సరిక్రొత్త రూపకల్పన చెయ్యాలి.

సంభాషణలో శబ్ద విన్యాసాన్ని నియంత్రించాలి. మనం వాడే శబ్దాలకు ఉచ్చారణా సౌలభ్యము, సందర్భశుద్ధి, ప్రాచుర్యం ఉండితీరాలి. పునరుక్తిదోషాన్ని నివారించాలి. కొందరు తమ సంభాషణల్లో అవసరం లేనివీ, అవసరానికి మించినవీ ఐన ఊత పదాలను తరచుగా ప్రయోగిస్తూ ఉంటారు. ఇవి ఒక రకంగా ధ్వని కాలుశ్యమే.

నీవు చెప్పదలుచుకొన్నది స్పష్టంగా, క్లుప్తంగా **అర్ధవంతంగా** ఉండేలాగా చూడు. దానికి వచ్చే సమాధానాలను శ్రద్ధగా ఆలకించు.

## అర్ధవంతమైన సందేశమే శ్రేష్ఠము

## అర్థానికి సందేశం

ఒక సందేశం అతి తక్కువ శబ్ద విన్యాసంతో స్పష్టంగా సంపూర్ణంగా వ్యక్తమైతే అదే **శ్రేష్ఠత.**

# 15. సమాచార సంగ్రహం

**సమాచారం** దత్తాంశాలకు భిన్నమైనది. దత్తసామాగ్రి పరిమాణరూపము. **సమాచారం** దాని గుణరూపము. దత్తాంశాలు ఒక ఫలమైతే దాని సారమే **సమాచారం.** దత్తసామాగ్రి ఇవ్వతగినదికాదు. సమాచారమే ఇవ్వతగినది. దత్తాంశాలను అంగీకరించకు. సమాచారాన్ని మాత్రమే సంగ్రహించు.

దత్తాంశాలను పరిశుద్ధిచేసి దానిని వినియోగార్థం చేసినప్పుడు అది సమాచారమౌతుంది. దత్తసామాగ్రి వంటసామాగ్రి వంటిది. సమాచారం రుచికరమైన శుచికరమైన వంటకం.

దత్తాంశాల నుండి ఎంపిక, క్రోడీకరణము, మినహాయింపు వంటి ఉపయుక్తమైన సమాచారాన్ని రూపొందించాలి.

**ఎంపిక** అనగా మనం ఆశించిన వస్తువయొక్క రూపగుణ విశేషాలను ఆవిష్కరించుకొని, వాటి నిర్మాణక్రమంలో వ్యత్యాసాలను పర్యవేక్షించటానికి కీలకమైన మూల ద్రవ్యాలను సమకూర్చుకోవటం. ఉత్తమమైన ఉత్పతుత్తులకు సరియైన ఎంపికయే తార్కాణము.

**క్రోడీకరణమనగా,** పరిశ్రమలోని వివిధ శాఖల, వాటి పరిభాగాల కార్య కలాపాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి, దానిని విపులీకరించి చెప్పే సంగ్రహ కథనం. ఇది ఆయా వ్యక్తుల, విభాగాల, శాఖల వ్యవహారశైలిపైన, సామర్థ్యస్థాయిపైన ప్రత్యేక దృష్టి నిలిపి, వ్యత్యాసాలను పరిశీలించి, ఎంపిక లేక మినహాయింపు సూత్రాలను సందర్భానుసారంగా అమలుపరచడానికి అనుకూలమైనది.

**మినహాయింపు** అనగా సంస్థలో అసాధారణ పరిస్థితులు నెలకొన్నప్పుడు, వాటి పరిశీలనకు అవసరమైన సమాచారం.

ఈ మినహాయింపు సూత్రం ముడిసరుకుల వినియోగం, యాంత్రిక వైఫల్యాలు, ప్రమాదాలు, అల్పోత్పాదన, ఉద్యోగుల అలసత్వము ఇత్యాదులకు వర్తించేది.

పైన వివరించిన **సమాచారాల** సంగ్రహం వాటి వినియోగం **శ్రేష్ఠతా** సాధనకు అతికీలకమైన ఉపకరణం.

*ఉత్తసామాగ్రి ఫలమైతే దాని ఆసువే సమాచారం.*

## కీలక క్షేత్రాల నిర్వహణకు అనువైన సమాచారం

1. కీలకమైన ఉత్పత్తులను గుర్తించు. ఇవి మొత్తం విలువలో 70 శాతం వరకు సమకూచ్చగలుగాలి. కాబట్టి తరచుగా వానికి సంబంధించిన సమాచాన్ని సేకరించు; నిశితంగా పర్యవేక్షించు. అవసరమైన చోట్ల సవరణ చర్యలను చేపట్టు.

2. నిత్య విధాయకమైన విషయాల్లో, ప్రక్రియ విధానాల్లో మినహాయింపులకు పరిమితులను నిర్ధారించు. పరిస్థితులు వక్రీకరించినపుడు వానిపై ప్రత్యేక దృష్టి నిలుపు.

3. సమాచార సంచయం - సమప్తాలకు స్థాయి మట్టాలను నిర్ధారించు. మినహాయింపులు ఉన్నచోట వాటిని పైకి లేపు.

4. స్థితిగతులను వాటి స్థాయి అవస్థలను, దిన వార మాసిక త్రైమాసిక వార్షిక నివేదికల ద్వారా గుర్తించు; సమీక్షించు.

5. కాలాతీతమైన కాలం చెల్లిన (ఆరు మాసాలకు మించిన) నివేదికలను నిలిపివెయ్యి.

6. ఏదైనా సమాచారం, క్రొత్త నివేదికలను ప్రవేశపెట్టేటప్పుడు అవి దాని ప్రతిపాదకులకు, వినియోగదారులకు సమ్మతమై ఉండాలి.

7. సమాచార పర్యవేక్షణకు అన్య పరిశీలన వ్యవస్థను రూపొందించు.

# 16. జాగృతి

వాస్తవాలపట్ల, వాటి హేతువులపట్ల సంపూర్ణమైన అవగాహనయే **జాగృతి.** విషయాలపట్ల వాటి సంభవ్యాలపట్ల సంపూర్ణమైన పరిజ్ఞానము సమకూరినప్పుడు నీవు సరియైన సమయంలో సందర్భోచితంగా స్పందించగలుగుతావు. ఈ **పరిజ్ఞానం** గత వర్తమాన అనుభవాల ద్వారా, సంగత సమాచారాల ద్వారా ఏర్పడుతుంది.

నీయొక్క, నీ సంస్థయొక్క బలాలు బలహీనతల గురించి **సంతులన జ్ఞానాన్ని** పెంపొందించుకోవాలి. నీ బహిర్గత తర్జనాలపట్ల, ప్రమాద హేతువులపట్ల **అప్రమత్తుడవై** యుండాలి. అలాగే నీ సంస్థకు లాభదాయకమైన, ప్రయోజనకరమైన అంశాలపట్ల అవకాశాలపట్ల **సంసిద్ధుడవై** యుండాలి.

వాస్తవాలపట్ల, వాటి సంభవ్యాలపట్ల, హేతువులపట్ల సావధానమైన పరిశీలనవల్ల **వివేకజ్ఞానం** సమకూరుతుంది. ఉచితానుచితాల, సాధ్యాసాధ్యాల విశ్లేషణవల్ల, **విచక్షణాజ్ఞానం** పెంపొందుతుంది. వార్తాపత్రికలు, పారిశ్రామిక సమాచార పత్రికలు, శాస్త్రగ్రంథాలు, మీ సంస్థయొక్క ఆదాయవ్యయ నివేదికలు ఇత్యాది సమాచార సాధనాల పఠనం, అధ్యయనం వల్ల **విషయపరిజ్ఞానం** విస్తారమౌతుంది. కాబట్టి సావధానంగా పఠించు. నిష్ఠగా అధ్యయనంచెయ్యి.

చెప్పుటకన్నా వినుటయే మేలైనది. ఎదుటివారు చెప్పేది సావధానంగా ఆలకించటం వలన, అతని ఉద్దేశాలు, అంతర్యాలు, అతడు ఇవ్వజూపిన వ్రాతసందేశం గ్రాహ్యమౌతాయి కాబట్టి సావధానచిత్తంతో ఆలకించు.

నీకు అందుబాటులో ఉన్న ప్రత్యామ్నాయాలను పర్యాయాలను పరిశీలించు.

పంచేంద్రియాలతో (కనులు, చెవులు, ముక్కు, నోరు – స్పర్శ) విషయ పరిజ్ఞానాన్ని వృద్ధిచేసుకో.

యదార్థాలను **ఆలోకించు,** చిరుసవ్వడులను మూలుగులను **ఆలకించు.** గంధాలను **ఆఘ్రాణించు.** మచ్చులను **ఆస్వాదించు.** మృదు కాఠిన్యాలను **ఆస్ఫాలించు.**

## జాగృతి శ్రేష్ఠత యొక్క ముఖ్యమైన అంగం

మన సంస్థల్లో వేటకుక్కలు, గుంటనక్కలు గూడా ఉండటం సర్వసాధారణమే. అలాంటి క్రూర మృగాలపట్ల అప్రమత్తంగా ఉండు. అవి ఎప్పుడైనా హెచ్చరికలేకుండా దాడి చేయగలవు.

చోరుల పట్ల గూడా అప్రమత్తంగా ఉండాలి **మన పరిశ్రమల్లో అసలుసిసలు చోరులు – వనరుల దుర్వినియోగాలు వ్యర్థాలే.** అవే నీ సంస్థ యొక్క ఆదాయాలను లాభాలను హరించివేసేవి.

ఇక పరిపాలనా ప్రక్రియలు, నిర్వహణ విధానాల పరిజ్ఞానం: వీటికి నీకు ఒక ఉదాహరణ ఇస్తాను.

ఇది నీవు బరోడా నుండి భావనగర్‌కు నీ కారులో నీవే సారథివై చేసే ప్రయాణంవంటిదే. నీ కారును నీవే నడుపుతున్నప్పుడు, నీ కారు స్థితిగతులు, ఇంధన – తైలాలు, వేగం, యంత్రంలో ఉష్ణోగ్రత, ఇత్యాదులతోబాటు రహదారి పరిస్థితి, రహదారి సంకేతాలు హెచ్చరికలు, నియమాలు నిబంధనలు, వాహనాల రద్దీ, వాటి నియంత్రణలు, నిన్ను అతిక్రమించే వాహనాలు నీవు అధిగమించవలసిన వాహనాలు ఇత్యాది విభిన్న ప్రయాణ విశేషాలపట్ల వాస్తవ పరిజ్ఞానం సమకూరుతుంది. ఇటువంటి విభిన్న కోణాలపట్ల, అంశాలపట్ల ఏర్పడిన సమగ్రమైన పరిజ్ఞానాన్ని నీ కార్యనిర్వహణ “సుదూర ప్రయాణం”లో కూడా సమకూర్చుకోగలిగితే నీవు నీ వృత్తి జీవితంలో శ్రేష్ఠతను సాధించగలుగుతావు. నీవు నీ ‘విజయపథం’లో వేగనిరోధకాలను సకాలంలో గుర్తించు. (అవి నీ కారులో నీ పాదాల చెంతనే ఉండేవి కావచ్చు). నీ అనుష్ఠానంలో అవరోధాలు ఎదురుకావచ్చు. వాటిపట్ల **జాగ్రత్తగా** ఉండు. వాటిని ఆకళించు; వివేకించు; విచక్షించు; విమర్శించు; పరామర్శించు.

శ్రోత్రం చక్షుః స్పర్శనంచ రసనం ఘ్రాణమేవచ
అధిష్ఠాయమనశ్చాయం విషయానుపసేవతే

(గీత అ.15–శ్లో.9)

## వాస్తవ స్థితిగతులతో ఊహత్సంపర్కమే జాగృతి

### జాగృతికి సూచికలు

1. నీ కార్యభారాన్ని, అనుష్ఠానాన్ని పరిశీలించుకో. నీ అనుచరులనుండి, పర్యవేక్షకులనుండి పరోక్ష, పూర్వరంగ సమాచారాలను **సమీకరించు.**

2. నీ యంత్రసామాగ్రి సామర్థ్యాన్ని గమనించు. వీటిపై నియమకాలిక నివేదికలను సమీక్షలను **అధ్యయనంచెయ్యి.**

3. నీ సహచరులను, అనుచరులను బాగా **అర్థంచేసుకో.** నీ సంస్థయొక్క ఉత్పత్తులు, వాటి క్రయవిక్రయాలపై మాసిక / త్రైమాసిక / వార్షిక నివేదికలను సమీక్షా నివేదికలను, అదాయవ్యయ పట్టికలను **పరిశీలించు.**

4. అగత్యాల, అత్యవసరాలు వాంఛనీయాల ప్రాధాన్యక్రమాలను నిర్ధారించు. వీటిని గురించి నీ సహచరులను అనుచరులను సంప్రదించు.

5. పరిసరాలను పరీక్షించు. నీ ప్రాంతంలో, గ్రామంలో, రాష్ట్రంలో, దేశంలో, ప్రపంచంలోని నిత్య సంఘటనలను **గమనించు.** జాతీయా / ప్రాంతీయ వార్తాపత్రికలు సమాచారపత్రికలు, ముఖ్యంగా వాటిలోని సంపాదకీయాలను వార్తాకథనాలను సమీక్షలను **పఠించు.**

6. నీ వ్యాపారంలోని పోటీదారులను **గుర్తించు.** వారి వర్తమాన సరణిని, భావి వ్యూహాలను **అంచనావెయ్యి.**

7. నీ బలాబలాలను లోపాలను **విమర్శించుకో;** సరిదిద్దుకో.

# 17. ఏకాగ్రత

**'ఏకాగ్రత'** అనగా నీ ఏకైక లక్ష్యం లేక ఉద్దేశంపైన నీ శారీరక, మానసిక మేధాశక్తియుక్తులను కేంద్రీకరించుటయే. ఈ **ఏకాగ్రత** సాధనయే **శ్రేష్ఠత.**

ఈ **ఏకాగ్రత,** నీ వివేచనాయుక్తమైన సూక్ష్మబుద్ధిని, సృజనాత్మకతను శారీరక ప్రయాసను సంఘటితం చేసి పరిస్థితుల అధ్యయనానికి, నీవు ఆశించిన ప్రయోజనాలసిద్ధికి సహకరిస్తుంది.

**ఏకాగ్రత** నీ శారీరకమైన నైపుణ్యాన్ని, నీ మానసికమైన సృజనను మేధాపరమైన సదసద్వివేకాన్ని ఏకంచేసి సరోత్కృష్టమైన ఫలితాలను సాధించి ఇస్తుంది.

**ఏకాగ్రత** ఇంద్రియనిగ్రహము (యమనియమ-అష్టాంగసాధనల) వల్ల సంప్రాప్తమౌతుంది.

**ఏకాగ్రత అభ్యాసము వైరాగ్యముల** ద్వారా సమకూరుతుంది. **అభ్యాసము** నీ మనోబలాన్ని పెంపొందిస్తుంది; వికారాన్ని నియంత్రిస్తుంది. వైరాగ్యము నీ లక్ష్యానికి భిన్నమైన విషయాల నుండి దూరంగా ఉండగలిగే నిగ్రహాన్ని కల్పిస్తుంది.

మనం అన్ని కార్యాలను ఏకకాలంలో నెరవేర్చలేమన్నది వాస్తవమే. ఐతే వాటిని ఒకటి తర్వాత ఒకటి, సమయోచితంగా పూనుకోవాలి.


వర్తమానంలో ఉండు. కాని నీ సంకల్పాలు, నిర్ణయాలు మాత్రం భావికి అనుగుణమై ఉండాలి. కాబట్టి నీ శక్తియుక్తులను పరిరక్షించుకో. అవి సకాలంలో దృఢమౌతాయి.

**బంధురాత్మాత్మనస్తస్య యేనాత్మై వాత్మనా జితః**
**అనాత్మనస్తు శత్రుత్వే వర్తే తాత్మైవ శత్రువత్**

(గీత అ. 6-శ్లో6)

ఏకాగ్రతా సాధనమే విజయానికి మూలమంత్రము

# ఆత్మనిగ్రహం



# 18. స్పష్టత

విషయాలకు భావనలకు సంబంధించిన **స్పష్టతయే శ్రేష్ఠత.** ఆలోచించు; ధ్యానించు. నిన్ను నీవు ప్రశ్నించుకో 'ఎందుకు?' సమాధానం **స్పష్టంగా** లేనప్పుడు సంశయ నివారణకోసం వివరణలను అన్వేషించు.

**స్పష్టమైన దృశ్యమే శ్రేష్ఠత.** స్పష్టత వివేకం వల్ల లభిస్తుంది. **ఆలోకనం** మనసుపై ముద్రవేస్తుంది. **అవలోకనం** విశ్వాసాన్ని (చక్షుర్వై సత్యం), **అనుభవం** వివేకాన్ని పెంపొందించుతాయి. కాబట్టి **స్పష్టతయే** సంపూర్ణ విచక్షణాజ్ఞానం.

నీ అనుచరులకు స్పష్టమైన ఉపదేశాలు, ఆదేశాలు ఇయ్యి. ఈ విషయాన్ని శ్రీ జీ.సీ. ష్రాఫ్ గారి నుండి నేర్చుకో. వారి ఇచ్చే ఆదేశాలు స్పష్టంగాను సంక్షేపంగానూ ఉంటాయి. ఇది నీ నుండి ఆశించటంలో నాకు ఏలాటి సందేహంలేదు. కాబట్టి **స్పష్టత**ను సాధించు. స్పష్టంగా ఉండు.

సందేహాలు ఉన్నచోటే అస్పష్టత ఉంటుంది. జ్ఞానము అగ్నివలె సందేహాలను దహించివేస్తుంది. జ్ఞానము స్వాధ్యాయనం వలననూ గురుముఖంగానూ లభిస్తుంది. **స్పష్టత** చింతన, చర్చ, తర్కము, పఠనము, అధ్యయనము, అభ్యాసముల ద్వారా ప్రాప్తిస్తుంది.

**చింతన**మనగా – మనస్సును, మేధస్సును సందేహనివృత్తికోసం మథించటమే. **చర్చలు** అభిప్రాయాలను అనుభవాలను పరస్పరం పంచుకోవటానికి సరియైన వేదికలు. గ్రంథ **పఠనం** గూడా ఇతరుల అభిప్రాయాలను అనుభవాలను పంచుకోవటానికి మార్గమే.

కాబట్టి చింతన, చర్చ, పఠనం, అధ్యయనం, అభ్యాసం అలవరచుకో.

నీ సంస్థలోని గ్రంథాలయాన్ని శ్రేష్ఠమైన అధునాతన గ్రంథ సముదాయంతో సుసంపన్నం చేసుకో. నీకోసం ఒక స్వంత గ్రంథాలయాన్ని నెలకొల్పుకో.

చింతన, చర్చ పఠనాదులు నిన్ను క్రమంగా మేథోసంపన్నునిగా తీర్చిదిద్ది, నీలో సరిక్రొత్త భావనలను ఆశయాలను, ఆదర్శాలను ఉదయింపజేస్తాయి.

**స్పష్టత** ద్వారా సుదూర పరిస్థితులను పరిణామాలను విస్తృతంగా పరికించగలవాడు, భవిష్యత్తులోని మార్పులను పోకడలను స్పష్టంగా ఊహించగలుగుతాడు. భవిష్యత్తులోని అవకాశాలను ముందుగా దర్శించగలవారే గొప్ప దార్శనికుడు.

సామాన్యులకు ఏది అదృశమో దార్శనికునికి అది సాదృశము. చలనం సామాన్యమైనది. దృశ్యం అపురూపమైనది. దార్శనికుడైనవాడు 'సత్ – అసత్' మధ్యగల భేదాన్ని వివేచన చేయగలడు.

శ్రీ ఆదిశంకరులు, గాంధీమహాత్ములు, రవీంద్రనాథటాగోర్, జంషడ్జీ టాటా, సాయాజీరావు గాయక్వాడ్, వల్లభాయిపటేల్, వివేకానందులు, జవహర్‌లాల్‌నెహ్రూ, శ్రీ సీ.సీ. ష్రాఫ్ వంటి మహనీయులంతా గొప్ప దార్శనికులే. వారంతా భావిని స్పష్టంగా దర్శించి, భావితరాలకు దిశానిర్దేశనం చేసినారు. అలా వారంతా అమర్త్యులైనారు.

మరి నీవు గూడా! నీవు యాభయ్యేళ్ళు నిండేనాటికి దార్శనికునిగా ఎదుగగలవా? నీవింకా యువకుడవు కాబట్టి నీ భవితను చక్కగా మలుచుకోవటానికి తగినంత సమయం ఉన్నది.

సంపూర్ణ విచక్షణా జ్ఞానమే స్పష్టత.

## స్వచ్ఛతకు స్పష్టత

ఆలోకనం అవలోకనం అనుభవాలను – గుణదోష విచక్షణ పరీక్ష ద్వారా వడగట్టినప్పుడు, అతిస్వచ్ఛమైన **స్పష్టత** లభిస్తుంది.

# శ్రేష్ఠత ఎందుకు?

ప్రియమైన దీపేశ్


శ్రేష్ఠత అసాధారణము అపూర్వము ఐనది. ఐనప్పటికీ, ఇది సాధారణ మార్గాలద్వారా కూడా సాధింపవచ్చునన్న విషయాన్ని ఈపాటికి గ్రహించియుంటావు.

విషయపరిజ్ఞానము అనుభవజ్ఞానము – ఈ రెండింటి సంయోగ ఫలితమే **శ్రేష్ఠత.**

విషయపరిజ్ఞానాన్ని అనుభవజ్ఞానాన్ని యత్నము ప్రయాస అనే పొయ్యిల మీద వండినప్పుడు, సాఫల్యము వివేకము అనే మధురమైన వంటకాలు సిద్ధమౌతాయి. సాఫల్యము మూలవనరులను పెంపొందించుతుంది. అలాగే వివేకము విషయపరిజ్ఞానాన్ని అనుభవజ్ఞానాన్ని పెంపొందించుతుంది.

ఇప్పుడు మనం అనుష్ఠానం అభిజ్ఞానం అనుభవాల సంబంధ బాంధవ్యాలను పరామర్శిద్దాము.

ఈ రేఖచిత్రాన్ని గమనించు:



అనుభవ పరిజ్ఞానామే శాస్త్రాభివృద్ధికి మూలబీజము. జ్ఞాన రహితమైన అనుభవం – అనుభవరహితమైన జ్ఞానముకన్నా ఉత్తమమైనది. ఐతే జ్ఞాన సహితమైన అనుభవం అనుభవసహితమైన జ్ఞానం ఉత్తమోత్తమమైనవి.

వైఫల్యాల నుండి అనుభవం నేర్చుకో. అవే సాఫల్యసిద్ధికి వైఫల్యరాహిత్యానికి పునాదిరాళ్ళు.

ఏ పనికైనా రెండు విశేషాలు ఉంటాయి. **పరిమాణము – ప్రమాణము.** ఉత్పాదన మరియు ఉత్పాదకతల పరిమాణము, స్థాయి, సామర్థ్యము, పరిధి, వైశాల్యం ఇత్యాదులు పరిమాణ విశేషాలు. ఉత్పత్తుల నాణ్యత, ప్రయోజనము ఆర్థిక, వ్యయ నియంత్రణ ఇత్యాదులు ప్రమాణ విశేషాలు.

1. **తక్కువ ఉత్పాదన + తక్కువ పొదుపు** (నికరలాభం):
   ఇది నిస్సార్థకమైనవి. ఇది వైఫల్య హేతువే. కాబట్టి ఏదో ఒక విశేషాన్ని పెంచాలి.

2. **ఎక్కువ ఉత్పాదన + తక్కువ పొదుపు:**
   ఇది అమ్మకాలను పెంచి, తద్వారా లాభపరిమాణాన్ని పెంచగలుగుతుంది. ఐతే ఇది తాత్కాలికమే.

3. **ఎక్కువ పొదుపు + తక్కువ ఉత్పాదన:**
   ఇది జాతిరత్నంవలె అతిశ్రేష్ఠమే ఐనా లాభదయకతను పెంచటానికి సహకరించదు.

4. కాబట్టి మనకు కావలసింది అనుష్ఠానము – శ్రేష్ఠతల సంతులమైన మిశ్రమం. అనగా **శ్రేష్ఠమైన అనుష్ఠానం.**

   ఉదా: ఒక గాయకుడు సుమారు మూడు గంటలపాటు 'గానకచేరి' ఇవ్వగలడు. ఐతే **శ్రేష్ఠమైన** 'కచేరి', రవిశంకర్, సుబ్బలక్ష్మి, బిస్మిల్లాఖాన్ వంటి సంగీత కళాకోవిదులు మాత్రమే ఇవ్వగలరు. మనం ఈ సంగీతసభలో **పరిమాణం . ప్రమాణం** రెండూ కోరుకొంటాము. అంటే **శ్రేష్ఠమైన** (శ్రావ్యమైన) సంగీత కచేరీనే అభిలషిస్తాము. అద్భుతమైన కళాకౌశలమే సాఫల్యానికి మూలధనం. అదే నిజమైన విజయం.

ఇలాగే నీ కార్యసాధనలోనూ విజయం చేకూరాలని నా అభిలాష.

నీ కార్యకుశలత మరియు **శ్రేష్ఠత**లోని **'శ్రావ్యత'** నీకు విజయాన్నే కాక, ప్రశాంతిని, సంతోషాన్నీ, అలౌకికానందాన్ని అందించుతాయి.

## ఒక్క విషయం గుర్తించుకో!

నీ కార్యసాఫల్యాన్నీ, విజయాన్నీ, నీ మూలవనరుల అభివృద్ధికి విషయపరిజ్ఞాన సముపార్జనకు మాత్రమే వినియోగించు. ఇవి నీ అనుష్ఠానాన్ని – తద్వారా **శ్రేష్ఠతను** – తద్వారా విజయాన్ని అంతేకాక నీ వ్యక్తిత్వపు సమగ్రాభివృద్ధిని సమీకరించుకోవటానికి సహకరిస్తాయి.

శుభాకాంక్షలతో

# ఏది గమ్యం?

**ఇతి తే జ్ఞానమాఖ్యాతం - గుహ్యాద్గుహ్యతరం మయా**
**విమృశ్యై తదశేషేణ - యథేచ్ఛసి తదా కురు**

(గీత అ.18-శ్లో.63)

ఓయి అర్జునా

ఈ విధముగా నీకు నేను రహస్యాతిరహస్యమైన జ్ఞానమును ఉపదేశించి యున్నాను. నీవు దీనిని పూర్తిగా విమర్శించు. నీకు ఏది ఇష్టమో అదియే చేయుము.

# శ్రేష్ఠతయొక్క వివిధ ముఖాలు

శ్రేష్ఠత యొక్క వివిధ ముఖాలను నీవు సులభంగా పరిశీలించుకోవటానికి ఒక పట్టికను అందిస్తున్నాను. దీనిని కనీసం వారానికోమారు పునశ్చరణం చేసుకున్నట్లైతే అవి నీ జ్ఞానపకాల పొదిలో ఒదిగిపోతాయి. అలాగే **శ్రేష్ఠత** పట్ల నీవు ఏర్పరుచుకున్న అభిలాష, దృఢ సంకల్పాలను బలోపేతం చేస్తాయి.

ప్రేమతో

**నారాయణ**

పరమ పదాధిరోహణానికి ఇవే సోపానాలు

# శ్రేష్ఠత యొక్క అంగవిన్యాసము

1. నాణ్యత
2. సంపూర్ణత
3. నిర్దుష్టత
4. కచ్చితత్వము
5. పరిశుద్ధత
6. సార్ధకత
7. వ్యయనియంత్రణ
8. సరణి
9. ఔచిత్యము
10. సరళత
11. సమయపాలనం
12. విశ్వసనీయత
13. సంక్షేపత
14. అర్ధవంతము
15. సమాచార సంగ్రహం
16. జాగృతి
17. ఏకాగ్రత
18. స్పష్టత

ఈ శ్రేష్ఠతాకన్యకు మధురమైన భావము ఇంపైన అంగవిన్యాసము సొగసైన అలంకారాలను సమకూర్చు.

# ఉపకార సంస్మరణము

ఈ గ్రంథ నిర్మాణానికి అన్నివిధాల సహాయసహకారాలనందించిన హితులు, స్నేహితులు, శ్రేయోభిలాషులకు ప్రత్యేక కృతజ్ఞతాభివందనాలను సమర్పించుకొంటున్నాను.

1. **శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వామి వారికి:**
   వీరి గీతామకరంద కావ్యం నాలోని శ్రేష్ఠతకు దీపాంకురం చేసింది.
2. నా శ్రేష్ఠతా గురువరులు **శ్రీ వేదవ్యాస గారికి, శ్రీమదాదిశంకరాచార్యులకు, డా॥ డి.యం. మున్షి గారికి, శ్రీ పీటర్ డ్రక్కర్ గారికి, శ్రీ టాం పీటర్(జూ) గారికి.**
3. **శ్రీ జీ.సీ. ష్రాఫ్ గారికి:**
   వీరు నా 'శ్రేష్ఠతాసోపానపథం' పట్ల ప్రత్యేక ఆసక్తిని చూపుటేగాక దీనికి నాందీప్రస్తావనం వ్రాసి ఇచ్చినారు.
4. **శ్రీ కే.సీ. ష్రాఫ్ గారికి:**
   వీరు నాకు ప్రేరణ, ప్రోత్సాహాలతోబాటు అన్ని సహాయ సహకారాలనందించి, ఈ శ్రేష్ఠతాసిద్ధిలో సంతోషాన్ని పంచుకొన్నారు.
5. **శ్రీ ఎస్.ఎన్. పాఠక్ గారికి:**
   వీరు నా ఆంగ్లమూలం ముద్రణ పట్ల ప్రత్యేక శ్రద్ధాసక్తులను చూపినారు.
6. **శ్రీ మహేశ్ పారీక్ గారికి:**
   వీరు ఆంగ్లమూలం ముద్రణ అతిశీఘ్రకాలంలో పూర్తికావటానికి కావలసిన ఏర్పాట్లు చేసినారు.
7. **శ్రీ పరేశ్‌భాయి సరయ్యా గారికి, శ్రీ సుబ్రహ్మణ్యం గారికి:**
   వీరు కంప్యూటర్‌పైన ఆంగ్లమూలం తొలి ప్రతిని కూర్చి యిచ్చినారు.
8. **శ్రీ డీ.పీ. భట్ గారికి, శ్రీ సీ.ఏ. మెహతా గారికి, శ్రీ మహేశ్ పారీక్ గారికి, శ్రీ టీ.కే. చటర్జీ గారికి, శ్రీ ఎన్.సీ. కౌశిక్ గారికి:**
   వీరు నా మూల రచనను పరిశుద్ధం చేయుటలో శ్రమించుటేగాక నాకు ఎంతో విలువైన సూచనలూ సలహాలు అందించినారు.
9. ఈ **శ్రేష్ఠతాసోపానపథాన్ని** సరసంగాను, సరళంగాను ఉపయోగ్యంగాను తెలుగులో రూపొందించి మన తెలుగువారికి అమూల్యమైన కానుకగా అందించిన మా ప్రియమైన అన్నగారు శ్రీ శాంసుందర్ గారికి.
10. తెలుగు అనువాదం ప్రచురణ బాధ్యతను స్వీకరించిన **శ్రీ సీతారామ సేవాసదన్ వారికి.**
11. తెలుగులో అందంగా ముద్రించి ఇచ్చిన సత్యనారాయణ ఆఫ్‌సెట్ ప్రింటర్స్, కరీంనగర్. వారికి.

**నారాయణ**



శ్రీ **నారాయణ** గారు పలు పారిశ్రామిక సంస్థలకు అధ్యక్షులుగా, సంచాలకులుగా, సలహాదారులుగాను, నిర్వహణా శాస్త్రంలో నిష్ణాతులుగా, బహుగ్రంధకర్తగా, ప్రశిక్షకులుగా ప్రసిద్ధులు. వీరికి ఇంజినీరింగ్, నిర్వహణ, సాధారణ యాజమాన్యం, సామూహిక పరిశ్రమల యాజమాన్యంలో మూడున్నర దశాబ్దాల అనుభవం ఉన్నది.

ప్రస్తుతం వీరు ఎక్సెల్ ఇండస్ట్రీస్ లి. కు నిర్వహణాధ్యక్షులుగాను, యశ్ పేపర్స్ లి. న్యూటన్ ఇంజినీరింగ్ అండ్ కన్స్ట్రక్షన్ కం.లి., పంజాబ్ కెమికల్స్ అండ్ ఫార్మసూటికల్స్ లి, సంస్థలకు అధ్యక్షులుగాను, అశోక్ ఆర్గానిక్ ఇండస్ట్రీస్ లి., ఆర్యన్ పేపర్ మిల్స్ లి., లా–ఓపలా–జీ లి., సిల్వర్ లైట్–నిర్లేప్‌వేర్ ఇండస్ట్రీస్ ప్రై.లి., డ్యూరావేర్ ప్రై.లి., వంటి సంస్థలకు సంచాలకులుగాను మహావీర్ గ్రూప్ ఎంటర్‌ప్రైజెస్‌కు సలహాదారులుగాను ఉన్నారు. ఇవేకాక పలు మాధ్యమిక, లఘు పరిశ్రమలకు, పెక్కు సేవాసంస్థలకు గౌరవ సలహాదారుగాను వ్యవహరిస్తున్నారు.

వీరు ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్‌లో పటభద్రులు మరియు నిర్వహణాశాస్త్రంలో స్నాతకోత్తర పట్టభద్రులు. వీరు గీత, ఉపనిషత్తులు, ధమ్మపదం, భారతీయ తత్వశాస్త్రం, భారతీయ ధ్యాన శాస్త్రం, 'టక్' మరియు 'జెన్' ధ్యాన శాస్త్రాల్లో విశేషమైన అభినివేశం సంపాదించినారు.

వీరు ఆధునిక శాస్త్ర–సాంకేతిక విజ్ఞానాన్ని భారతీయ సంస్కృతి సాంప్రదాయాలతో సంయోగం చేసి, తద్వారా పలు పారిశ్రామిక, వాణిజ్య, సేవా రంగాల్లోని నాయకత్వానికి, బోధకులకు పశిక్షకులకు, సంస్థలకు వారివారి అభ్యున్నతికి సమృద్ధికి మార్గదర్శకులైనారు. వీరు యాజమాన్య, నిర్వహణా శాస్త్రాలపైన, విద్యావిధానం పైన, నాయకత్వ విధులపైన, గీత, ఉపనిషత్తులపైన పలు గ్రంధాలను వ్యాసాలను వ్రాసినారు.